# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం


## పట్నం రుక్కమ్మ కి ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి



**తల్లాడ, ఆగస్టు 01(నినాదం ):**
శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్ శ్రీ మహేందర్ రెడ్డి మాతృమూర్తి పట్నం రుక్కమ్మ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసారు. శనివారం రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార ఢ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ షాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి రుక్కమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రుక్కమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం మహేందర్ రెడ్డి ని, వారి సోదరుడు నరేందర్ రెడ్డి ని, కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాదాన్ని ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని ఆ భగవంతుడు వారికి ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మందక్రిష్ణ మాదిగని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఏపూరి. వెంకటేశ్వర రావు



**తల్లాడ,ఆగస్టు 01(నినాదం):**
హనుమకొండలోని వడ్డేపల్లి లో జరుగుతున్న మాదిగ లాయర్స్ ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ని జిల్లా ఇన్చార్జులు ఏపూరి వెంకటేశ్వర్ రావు మాదిగ జిల్లా కో ఇన్చార్జ్ తడుగుల విజయ్ మాదిగ కలవడం జరిగింది. రిజర్వేషన్ వర్గీకరణ సుప్రీం కోర్టు ద్వారా ఆగష్టు 1 న జరగగా మంద కృష్ణ మాదిగను కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి మాజీ జిల్లా అధ్యక్షులు బందారి సురేందర్ మాదిగ ,గద్దల సుకుమార్ మాదిగ కలవడం జరిగింది.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరు యువకులు మృతి


**చిలుకూరు జులై 1 (నినాదం):**
ప్రమాధవశాత్తు బైక్ అదుపుతప్పి ఇద్దరు యువకులు మృతిచెందిన ఘటన శనివారం కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై చిలుకూరు గ్రామ పరిధిలోని లారీ అసిసోయేషన్ వద్ద జరిగింది. హూజూర్నగర్ మండల పరిధిలోని బూరుగడ్డకు చెందిన గడ్డం లోకేష్(19), ఎన్టీఆర్ జిల్లా షేర్మహ్మద్ పేటకు చెందిన చల్లా అనిల్(20)లు ఇద్దరు దగ్గర బంధువులు( వరుసకు బావా బామ్మర్దులు ). వీరు మఠంపల్లి లోని పంక్షన్కు వెళ్ళి బైక్ పై తిరిగివెళ్తుండగా చిలుకూరు గ్రామ పరిధిలోని జానకి నగర్ స్టేజి దగ్గరకు రాగానే ప్రమాధవశాత్తు బైక్ అదుపుతప్పి కిందపడ్డారు. దీంతో ఇద్దరికి తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినారు. ఘటన స్థలంకు చేరుకున్న పోలీసులు మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడు లోకేష్ తండ్రి నాగయ్య ఇచ్చిన ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్ఐ మోహన్ బాబు తెలిపారు.

## బాల గ్రామసభలో విద్యార్థులకు అవగాహన



**కోదాడ రూరల్, ఆగస్టు 1 (నినాదం):**
కోదాడ రూరల్ మండలంలోని గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం బాల గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాలకి సురేష్ మాట్లాడుతూ బాల గ్రామసభ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణను పెంపొందించే వేదిక అని అన్నారు. విద్యతో పాటు మంచి నడవడి, పర్యావరణ పరిరక్షణ, మొబైల్ వినియోగాన్ని తగ్గించి పుస్తక పఠనానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ కృష్ణ, కార్యదర్శి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యుడు పాలడుగు జాన్ పాల్గొన్నారు.

## రత్నాకర్ రావు పార్థివదేహానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నివాళి



**దమ్మపేట, ఆగస్టు 1 (నినాదం):** మండల కేంద్రంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కక్కిరాల రత్నాకర్ రావు శనివారం అనా రోగ్యంతో మృతి చెందగా విష యం తెలుసుకున్న అశ్వారావు పేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు వారి నివాసనికెళ్లి పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దారా యుగంధర్, అబ్దుల్ జిన్నా, నాగబాబు, వార్డు సభ్యులు ఉయ్యాల లక్ష్మీనారాయణ, రూపా రాంబాబు, గోళ్ళ భవానీ కృష్ణ యాదవ్, భుక్యా రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గీతం 17వ స్నాతకోత్సవం

- 1990 మంది విద్యార్థులకు పట్టాల ప్రదానం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ దర్శకుడు రాజమౌళి




**పటాన్చెరు, ఆగస్టు 01 (నినాదం):**
హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం తన 17వ స్నాతకోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన 1990 మంది విద్యార్థులకు (1532 మంది అండర్ గ్రాడ్యుయేట్, 372 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్, 86 మంది పీహెచ్.డీ. స్కాలర్లు) పట్టాలు ప్రదానం చేశారు. ప్రపంచ ప్రఖ్యాత భారతీయ చలన చిత్ర దర్శకుడు శ్రీ ఎస్.ఎస్. రాజమౌళి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కాగా, గీతం అధ్యక్షుడు–విశాఖపట్నం లోక్ సభ సభ్యుడు శ్రీ ఎం. శ్రీభరత్ అధ్యక్షత వహించారు. విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారంతా మహాత్మా గాంధీ విగ్రహానికి, గీతం వ్యవస్థాపకుడు డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా, చేనేత రంగంలో విశేష కృషి, భారతదేశపు గొప్ప వస్త్ర వారసత్వాన్ని పరిరక్షించడంలో అందించిన సేవలకు గుర్తింపుగా, భారతీయ చేనేత కళాకారుడు శ్రీ గజం గోవర్ధనకు గీతం గౌరవ డాక్టరేట్ (డీ.లిట్) ప్రదానం చేసింది. విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొత్తం 17 బంగారు పతకాలను అందజేశారు. బీ.టెక్.లోని అన్ని విభాగాలలో టాపర్ గా నిలవడంతో పాటు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఫస్ట్ ర్యాంకు సాధించిన డిగుదాడి ప్రణవ్ రాహుల్ ప్రెసిడెంట్ పేరిట నెలకొల్పిన రెండు బంగారు పతకాలను అందుకున్నారు. అలాగే, పరిశోధన, ఆవిష్కరణల రంగంలో గణనీయమైన కృషి చేసిన 86 మంది పరిశోధక విద్యార్థుల (పీహెచ్.డీ. స్కాలర్లు)కు విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టాలను ప్రదానం చేసింది. అత్యుత్తమ పరిశోధన విజయాలకు గాను, గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (అర్థశాస్త్ర విభాగం) అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మహ్మద్ అర్షద్ అన్సారీ, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ (రసాయన శాస్త్ర విభాగం) ప్రొఫెసర్ ఎం.ఎస్. సురేంద్రబాబులకు 'ఉత్తమ పరిశోధకుడు' (బెస్ట్ రీసెర్చర్) అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ రాజమౌళి స్నాతకులను ఉద్దేశించి స్ఫూర్తిదాయకమైన, ఆలోచింపజేసే ప్రసంగం చేశారు. డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి తత్వాన్ని గుర్తుచేస్తూ పట్టభద్రులను ఉత్తేజపరిచారు. అచంచ లమైన అంకిత భావం, అభిరుచి, కఠోర శ్రమ ద్వారా తాము ఎంచుకున్న రంగాలలో శ్రేష్ఠతను సాధించాలని సూచించారు. ప్రతి ప్రయత్నాన్ని నిబద్ధతతో, లక్ష్యంతో కొనసాగించాలని ఆయన పట్టభద్రులను ప్రోత్సహించారు. తన అధ్యక్షోపన్యాసంలో, శ్రీభరత్ పట్టభద్రులైన విద్యార్థులు అభినందిస్తూ, విజయానికి ఏడు మార్గదర్శక సూత్రాలను వివరిస్తూ రాజమౌళి గారి సందేశాన్ని పునరుద్ఘాటించారు. పెద్ద కలలు కనండి, మిమ్మల్ని మీరు నమ్మండి, గొప్ప వ్యక్తులతో కలిసి ఉండండి. మీ లక్ష్యాల పట్ల అభిరుచితో నిబద్ధతతో ఉండండి. నిరంతరం నేర్చుకుంటూ, ఎదుగుతూ ఉండండి. వినయంగా ఉండండి, ఇచ్చిన మాటను ఎల్లప్పుడూ నిలబెట్టుకోండి అని సలహా ఇచ్చారు. వార్షిక నివేదికను సమర్పిస్తూ, హైదరాబాదులో అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, గీతం సాధించిన విజయాలను వివరించారు. విద్య, పరిశోధన, ఆవిష్కరణలలో శ్రేష్ఠత ద్వారా సామాజిక బాధ్యత గల నాయకులను తీర్చిదిద్దడంలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు. పట్టభద్రులైన విద్యార్థులు నైతిక ప్రవర్తన, వృత్తిపరమైన నైపుణ్యం, దేశ నిర్మాణానికి తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ స్నాతకోత్సవ ప్రతిజ్ఞ చేశారు. రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ వందన సమర్పణ చేశారు. 17వ స్నాతకోత్సవ కార్యక్రమం, విద్యాపరమైన నైపుణ్యం, పరిశోధన, నూతన ఆవిష్కరణలు, విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధి పట్ల గీతం హైదరాబాదు అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబించింది. ఈ కార్యక్రమం ద్వారా పట్టభద్రులైన వారు బాధ్యతా యుతమైన నిపుణులుగా, సమాజంపై అర్థవంతమైన ప్రభావాన్ని చూపగల భవిష్యత్ నాయకులుగా ఎదిగేలా సాధికారత కల్పించింది.

# ఉప్పొంగిన ఉగ్ర గోదావరి



**మణుగూరు ఆగస్టు1(నినాదం):** నిన్న మొన్నటి వరకు చుక్క నీరు లేకుండా ఇసుక దిబ్బులతో దర్శనం ఇచ్చిన గోదావరి, ఒక్కసారిగా కురిసిన భారీ వర్షాలతో ఉప్పొంగే ఉగ్రరూపం దాల్చింది .గోదావరి వరదకు ప్రకృతి, పల్లె ప్రాంతాలను అతలాకుతులను చేస్తూ పరవళ్ళు తొక్కుతుంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో ఒక్కసారిగా ఉప్పొంగి ఉగ్రరూపం దాల్చింది. రెండు మూడు రోజుల్లో మొదటి ప్రమాద హెచ్చరిక నుంచి మూడవ ప్రమాద హెచ్చరిక కు చేరింది. ఈరోజు ఉదయం 9 గంటలకు గోదావరి నీటిమట్టం 56 అడుగులకు చేరుకొని ఉండటంతో, అధికారులు మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. పల్లపు ప్రాంతాలకు వరద నీరు వచ్చి చేరడంతో మణుగూరు మండలంలో రాయి గూడెం, కమలాపురం, అన్నారం తదితర ప్రాంతాల్లోకి వరద నీరు రావడంతో బాధితులను పునరావాస కేంద్రాలకు అధికారులు తరలించారు. అలాగే పినపాక మండలంలో చింతల బయ్యారం, ఎలిసిరెడ్డిపల్లి, భూపతిరావుపేట, తదితర ప్రాంతాల్లో వరదనీరు పల్లపు ప్రాంతాలకు పెద్ద ఎత్తులో వచ్చి చేరడంతో అధికారులు వరద బాధితులను పునరావస్ కేంద్రాలకు తరలించారు. ప్రజలను ముందస్తు జాగ్రత్తగా చర్యలు చేపడుతూ రెవెన్యూ, పోలీసు, మున్సిపాలిటీ అధికారులు ముంపు ప్రాంతాల్లో నిత్యం గస్తికాస్తు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. గంట గంటకు పెరుగుతున్న వరద గోదావరి పరవాళ్ళు తొక్కుతూ ప్రమాదం ప్రమాద స్థాయి వరకు ప్రవహిస్తుంది. గోదావరికి ఎగువ ప్రాంతంలో ఉన్న ఉపనదులు ప్రాణహిత మంజీరా తాలి పేరు శబరి ఉపనదులు పొంగి తల్లి గోదారమ్మ చెంతకు చేరడంతో తల్లి ఉగ్రరూపంతో పరవాళ్ళు తొక్కుతుంది. గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో పర్యాటకులు పర్యటించకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. మత్స్యకారులకు నదిలోకి చాపలు వేటకు వెళ్లకుండా అధికారులు నిషేధాజ్ఞలు జారీ చేశారు.

## మహేష్‌కుమార్ గౌడ్‌ని కలిసిన రాష్ట్ర వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు

**తల్లాడ ఆగస్టు 1 (నినాదం):**
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ నార పోగు వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం హైదరాబాదులోని గాంధీభవన్ లో మహేష్ కుమార్ గౌడ్ కు ఆయన పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించి సత్కరించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కోసం రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తూ భవిష్యత్తు లో కూడా ఇంకా ఉన్నత పదవులను అధిరోహించాలని, రాష్ట్రంలో ఎస్సీ విభాగం బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించాలని ఆయన సూచించినట్లు వెంకట్ తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## కొండచిలువను పట్టుకున్న అటవీశాఖ సిబ్బంది

**కమలాపూర్,ఆగష్టు 1 (నినాదం):**
మండలంలోని కానిపర్తి గ్రామ శివారులోనీ వ్యవసాయ పొలం వద్ద కొండచిలువ ఉందని స్థానికులు శనివారం అటవీశాఖసిబ్బందికి సమాచారం అందచేశారు. అటవీశాఖ సెక్షన్ అధికారిని స్వప్ననేతృత్వంలో బీట్ ఆఫీసర్ అశోక్,సిబ్బంది తో కలిసి కొండ చిలువ సురక్షితంగాపట్టుకొని హన్మకొండ జూ పార్కుకు తరలించి నట్లు తెలిపారు. ఈ సందర్భంగాసెక్షన్ ఆఫీసర్ స్వప్న మాట్లాడుతూ ఎక్కడైనా జంతువులు సంచరిస్తే అటవీశాఖసిబ్బందికి సమాచారం అందించాలని, వన్యప్రాణులకు ఎలాంటి హాని తలపెట్టవద్దనిఈ సందర్భంగా ప్రజలను కోరారు.




## సీపీఐ సీనియర్ నాయకుడు గౌరెల్లి నరసయ్యకు పార్టీ జెండాతో తుది నివాళి



**మోటకొండూరు: ఆగస్టు 01(నినాదం):**
మోటకొండూరు మండల పరిధిలోని చాడ గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు కామ్రేడ్ గౌరెల్లి నరసయ్య మరణించడంతో శనివారం పార్టీ నాయకులు ఆయన భౌతికకాయానికి సీపీఐ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ మోటకొండూరు మండల కార్యదర్శి గాదేగాని మాణిక్యం, మండల సహాయ కార్యదర్శి ముసుకు పెంటారెడ్డి, పార్టీ నాయకులు కలిసి నరసయ్య భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించి,ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం మండల కార్యదర్శి గాదేగాని మాణిక్యం మాట్లాడుతూ, కామ్రేడ్ గౌరెల్లి నరసయ్య చిన్ననాటి నుంచే సీపీఐ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. ముఖ్యంగా ఆత్మకూరు మండలంలోని చాడ గ్రామంలో దివంగత మచ్చ సిహారితో కలిసి అనేక భూ పోరాటాల్లో కీలక పాత్ర పోషించి ప్రజల హక్కుల కోసం నిరంతరం శ్రమించిన నాయకుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. నరసయ్య మరణం సీపీఐ పార్టీకి తీరని లోటని, ఆయన ఆశయాలను పార్టీ కార్యకర్తలు ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే, నరసయ్య కుటుంబ సభ్యులకు పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గ్రామ కార్యదర్శి సుప్పరి సోములు,రాపాక నరసింహులు, సొప్పరి భాగ్యమ్మ, ఎం.డి. ఇసుభ, సొప్పరి సాయిలు, దేవాలయ ముస్తాల రాములు,రాపాక ఉమాతో పాటు పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకులు కూన వెంకటేష్ గౌడ్ 68వ జయంతి వేడుకలు

విగ్రహానికి పూలమాలలు వేసిన కుల శ్రీశైలం గౌడ్ సోదరులు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (నినాదం) :**
దివంగత సీనియర్ నాయకులకు కోణా వెంకటేష్ గౌడ్ 68వ జయంతి వేడుకలు శనివారం కె వి ఎస్ కన్వెన్షన్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోదరులు పాల్గొని వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి హాజరైన వారందరికీ మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ తో పాటు వారి కుటుంబ సభ్యులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని కూన వెంకటేష్ గౌడ్ సేవలను స్మరించుకున్నారు.

# ప్రభుత్వ విద్యార్థులే పర్యావరణ పరిరక్షణకు బ్రాండ్ అంబాసిడర్లు

- కార్బన్ ఉద్గారాలే వాతావరణ మార్పులకు కారణం
- భావితరాల కోసం జీవనశైలిని మార్చుకోవాలి
- ఎన్ఐఆర్డి రూరల్ టెక్నాలజీ పార్క్ డైరెక్టర్ మహమ్మద్ ఖాన్
- అన్నాస్పల్లి ఎర్త్ సెంటర్‌లో రెండు రోజుల శిక్షణ శిబిరం ఘనంగా ముగింపు





ఆమనగల్లు, ఆగస్టు 01(నినాదం):కడ్తాల్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ద్వారా పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రతి ఇంటికీ చేరవేయవచ్చని, వారే సమాజంలో మార్పుకు నిజమైన బ్రాండ్ అంబాసిడర్లని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎన్ ఐ ఆర్ డి రూరల్ టెక్నాలజీ పార్క్ డైరెక్టర్ మహమ్మద్ ఖాన్ అన్నారు. మహబూబ్నగర్ జిల్లా లీడ్ ఎర్త్ లీడర్స్ రెండు రోజుల పర్యావరణ అవగాహన ముగింపు శిక్షణా కార్యక్రమంలో ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. సమాజంలో స్థిరమైన మార్పు తీసుకురావాలనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఎంపిక చేసి వారిలో నాయకత్వ లక్షణాలు, పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు నేర్చుకున్న పర్యావరణ విలువలను తమ కుటుంబాలకు, గ్రామాలకు తీసుకెళితే సమాజంలో విస్తృత మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్బన్ ఉద్గారాల పెరుగుదలతో ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు వేగంగా జరుగుతున్నాయని, భూతాపం పెరగడం మానవ మనుగడకే సవాలుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. భావితరాలకు పరిశుభ్రమైన ప్రకృతిని అందించాలంటే చెట్ల పెంపకం, సహజ వనరుల సంరక్షణ, పర్యావరణహిత గృహ నిర్మాణం, ప్రకృతి అనుకూల జీవనశైలిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యతో మార్పు.. ఆచరణతో ఫలితంరెండు రోజుల శిక్షణతో విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో పర్యావరణ చైతన్యం నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో అమలు చేయాలని అన్నారు . జిల్లా సైన్స్ అధికారి శంషీర్ మాట్లాడుతూ విద్య అనేది కేవలం పుస్తకాలలోని సమాచారాన్ని నేర్చుకోవడం మాత్రమే కాదు విద్య ద్వారా వ్యక్తి ఆలోచనా విధానం, ప్రవర్తనలో సానుకూల మార్పు వచ్చినప్పుడే ఆ విద్య నిజమైన ఫలితాన్ని ఇస్తుంది. ఈ భావనతో నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మెడిసినల్ గార్డెన్,కాంపోస్ట్ పిట్, వర్మీ కాంపోస్ట్, వాటర్ హార్వెస్టింగ్ పిట్,సీడ్ బాల్స్ (విత్తన బంతులు), బయో ఎన్‌జైమ్‌ల తయారీ వంటి పర్యావరణహిత విధానాలను ప్రత్యక్షంగా నేర్చుకుని ఆచరణలో అమలు చేసే అవకాశాన్ని పొందారు. శిక్షణ అనంతరం ప్రతి ఉపాధ్యాయుడు తన మండలంలోని పాఠశాలలను పర్యావరణహిత పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు నాయకత్వం వహించాలని, విద్య ద్వారా సమాజంలో స్థిరమైన ప్రవర్తనా మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నటరాజన్, బాబుల్ రెడ్డి,వైఈఎల్పీ రాష్ట్ర కో. ఆర్డినేటర్ యనాల వెంకట్ రెడ్డి, పర్యావరణ శాస్త్రవేత్త ఉమామహేశ్వర్ రెడ్డి,నవ్య, వైఈఎల్పీ ఇంచార్జ్ రజనీకాంత్, సీజీఆర్ సభ్యులుశంకరయ్య,హనుమంత్, శివరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం




## రేవల్లి సీహెచ్‌సీలో రూ.7 లక్షల డిజిటల్ ఎక్స్‌రే వ్యవస్థ ప్రారంభం

- ఆధునిక వైద్య సేవలు గ్రామీణ ప్రజలకు చేరువ
- వేగవంతమైన రోగ నిర్ధారణకు డిజిటల్ ఎక్స్‌రే
- ఎక్స్‌రే కోసం దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం తగ్గనుంది

**రేవల్లి, ఆగస్టు 1 (నినాదం) :** గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత నాణ్యమైన,వేగవంతమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రేవల్లి సామాజిక ఆరోగ్యకేంద్రంలో సుమారు రూ.7 లక్షల విలువైన అత్యాధునిక డిజిటల్ ఎక్స్‌రేవ్యవస్థను శనివారం మధ్యాహ్నం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలుఅందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య పరికరాలను అందుబాటులోకితీసుకువస్తున్నట్లు తెలిపారు. నూతన డిజిటల్ ఎక్స్‌రే వ్యవస్థ ద్వారాతక్కువ సమయంలో నాణ్యమైన ఎక్స్‌రే చిత్రాలు పొందవచ్చని, దీంతో రోగనిర్ధారణ మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు.రేవల్లి మండలంతో పాటుపరిసర గ్రామాల ప్రజలు ఎక్స్‌రే పరీక్షల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సినఅవసరం లేకుండా స్థానికంగానే సేవలు పొందే అవకాశం కలిగిందన్నారు. అత్యవసరపరిస్థితుల్లో రోగులకు ఈ సేవలు మరింత ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.కార్యక్రమంలో సీహెచ్‌సీ మెడికల్ సూపరింటెండెంట్ డా. పవన్ కుమార్ రెడ్డి,డీసీహెచ్ఎస్ డా. చైతన్య గౌడ్, సర్పంచ్ రాజయ్య, కాంగ్రెస్ నాయకులుపర్వతాలు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానికప్రముఖులు పాల్గొన్నారు.డిజిటల్ ఎక్స్‌రే వ్యవస్థ అందుబాటులోకి రావడంతోరేవల్లి పరిసర ప్రాంతాల ప్రజలకు వైద్య పరీక్షలు మరింత వేగంగా, సులభంగాఅందనున్నాయని ఆసుపత్రి వర్గాలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునికసౌకర్యం అందుబాటులోకి రావడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజల హక్కుల కోసం పోరాడిన కాసం కృష్ణమూర్తి

**అమరచింత, ఆగస్టు 1, (నినాదం):** కాసం కృష్ణ మూర్తి 20వ వర్ధంతి ని అమరచింత మండలకేంద్రంలో తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘశీ ఆధ్వర్యంలో శనివారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు యస్.అజయ్, అమరచింత మండలఅధ్యక్షులు కె. శంకర్ లు కాసం కృష్ణమూర్తిచిత్రపటానికి పూలమాలవేసి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతు1921లో నిర్మల్ గ్రామం దేవరుప్పాలమండలం జనగామ జిల్లాలో జన్మించిన ఆయన 1ఆగస్టు 2006మృతి చెందారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గా పని చేశారని అన్నారు.వీర తెలంగాణ పోరాటం లో ఆయనపాత్ర మరిచి పోనిదని కొనియాడారు జనగామ ఇబ్రహీంపట్నం రాచకుండా ప్రాంతలల్లో పేదలకు భూములు పంచాలని కూలి రేట్లు పెంచాలని వెట్టి చాకిరీ రద్దుకైఅనేక ఉద్యమాలు నిర్వహించి. బ్రతికి ఉన్నంత కాలం నితిగా నిజాయితీ గాజీవితాన్ని గడిపి కార్యకర్తలకు ఆదర్శ ప్రాయుడయ్యారు. అయన చేసిన సేవలను ఈసందర్భంగా కొనియాడారు. అయన ఆశయాలసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో డి. భగవంతు, బేక్కశీ కురుమన్న, సుగురువేణు, గోపాల్, శాంతి వర్ధన్, శ్రీను, చింటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి: బొల్లం



**కోదాడ/నడిగూడెం,ఆగస్టు 1 (నినాదం):** నడిగూడెం మండలం కరివిరాల మోడల్ స్కూల్, హాస్టల్‌ను మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శనివారం సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, హాస్టల్ వసతి, పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను స్వయంగా తనిఖీ చేయడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన పౌష్టికాహారం అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, మోడల్ స్కూల్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రత, తాగునీరు, హాస్టల్ సౌకర్యాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని అధికారులను కోరారు. విద్యార్థులకు తగిన నిధులు కేటాయించి ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య, పౌష్టికాహారం, సురక్షిత వాతావరణం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**పాలకవీడు ఆగస్టు 1( నినాదం ):** పాలక వీడు మండలం మీగడం పహాడ్ తండా గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సిఐటి యు అనుబంధ సం ఘం జిల్లా కమిటీ సభ్యుడు ధనవత్ నెహ్రూ అధ్యక్షతన శనివారం సమావేశం జరిపారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మికుడు మూడు రాములు కుటుంబానికి ఐదు వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రూపవత్ ఏడుకొండలు బాలు శంకర్ గోపాల్ కోటేశ్వరరావు మహిళా కన్వీనర్ బానోతు ఆది విజయ బుజ్జి సార్వతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో జనసేన బలోపేతమే ప్రధాన అజెండా

- మహబూబ్‌నగర్ సభలో పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్
- పార్టీకి వెన్నుముకగా నిలిచిన నాయకుడు మేడ రామకృష్ణ..
- తాళ్లూరి రామ్ ప్రత్యేక ప్రశంసలు!
- చిల్లా జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో 250 మందితో భారీ చేరికలు
- పాలమూరు జనసేనలో నూతనోత్సాహం!







**మహబూబ్‌నగర్, నినాదం :** తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయి నుంచి తిరుగులేని రాజకీయ శక్తిగా బలోపేతం చేయడమే తమ ప్రధాన అజెండాగా ముందుకు సాగుతున్నామని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ తాళ్లూరి రామ్ స్పష్టం చేశారు. జనసేన రాష్ట్ర నాయకులు, జిల్లా ఇన్‌చార్జ్ శ్రీ మేడ రామకృష్ణ నేతృత్వంలో మహబూబ్‌నగర్ జిల్లా, భూత్‌పూర్ రోడ్డులోని ఎస్.ఎన్. కన్వెన్షన్ హాల్‌లో శనివారం అత్యంత వైభవంగా నిర్వహించిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా తాళ్లూరి రామ్ మాట్లాడుతూ... పాలమూరు జిల్లాలో జనసేన జెండాను రెపరెపలాడిస్తూ, పార్టీని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో మేడ రామకృష్ణ గారు వహిస్తున్న నాయకత్వ పాత్ర అత్యంత శ్లాఘనీయమని కొనియాడారు. రాత్రింబవళ్లు శ్రమిస్తూ కార్యకర్తలకు కొండంత అండగా నిలుస్తున్న రామకృష్ణ గారు జిల్లా పార్టీకి నిజమైన వెన్నుముక అని ప్రశంసించారు. 2014 పార్టీ ఆవిర్భావం నుండి సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్న కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ నేలపై జనసేన గొంతుక నిరంతరం బలంగా వినిపించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పార్టీ ప్రచార కార్యదర్శి శ్రీ సాగర్ ఆర్.కె. నాయుడు మాట్లాడుతూ... యువత బలంతో రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో జనసేన కీలక పాత్ర పోషించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు పాలమూరు నడిబొడ్డున ఉన్న అమరవీరుల స్థూపం నుండి సమావేశ ప్రాంగణం వరకు జనసైనికులు చేపట్టిన భారీ బైక్ ర్యాలీ నగరంలో పండగ వాతావరణాన్ని తలపించింది. నేతలు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం వేదికగా మేడ రామకృష్ణ గారి దిశానిర్దేశంలో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రముఖ నాయకుడు శ్రీ జిల్లా జనార్ధన్ రెడ్డి సుమారు 250 మంది అనుచరులు, మద్దతుదారులతో కలిసి జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో దుంపటి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఎం. దామోదర్ రెడ్డి, మేకల సతీష్ రెడ్డి, మమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, డాక్టర్ గడల శ్రీనివాస్, అల్లాడి తనీష్, చిరాగ్ ప్రజీత్ గౌడ్, మచ్చా సుధాకర్, తనూజ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, ప్రేమ్ గాంధీ, సంతోష్ నాయక్, పాటు పెద్ద ఎత్తున జిల్లా నాయకులు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.



## మత్తు రహిత భారత నిర్మాణానికి భాగస్వాములు కావాలి



**ఖమ్మం, ఆగస్టు 01(నినాదం ):** మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా వైద్య ఒ ఆరోగ్య శాఖాధికారి పిలుపునిచ్చారు. వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయంలో సిబ్బందిచే వికసిత భారత్ కోసం మత్తు పదార్థాలు లేని యువత కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ ఓ గారు మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలు, సమాజం మరియు దేశాభివృద్ధిపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. పొగాకు, మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్, కాలేయ వ్యాధులు, మానసిక సమస్యలు వంటి అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం దృష్టి పెట్టాలని, పాఠశాలలు, కళాశాలలు, గ్రామస్థాయి సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మత్తు పదార్థాలకు 'నో' చెప్పండి -- ఆరోగ్యకరమైన జీవితానికి 'యెస్' చెప్పండి" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని కోరారు. మత్తు పదార్థాల రహిత భారత నిర్మాణం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, యువత దేశ భవిష్యత్తు అని, వారి ఆరోగ్యం మరియు భవిష్యత్తును కాపాడేందుకు సమాజంలోని ప్రతి వర్గం కలిసి పనిచేయాలని జిల్లా వైద్య ఒ ఆరోగ్య శాఖ అధికారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్ ప్రవీణ అడిషనల్ డిఎమ్ అండ్ హెచ్ ఓ, ఎల్ వేణుగోపాల్ రెడ్డి పి ఓ ఎం హెచ్ ఎన్, డాక్టర్ ఏ అరుణాదేవి పి ఓ ఎన్ పి ఎన్ సి డి,డాక్టర్ బి మెత్యూ పి ఓ ఐ డి ఎస్ పి, డెమో సుబ్రహ్మణ్యం, డిప్యూటీ డెమో వెంకటేశ్వరరావు, డిపిహెచ్ఎన్ఓ శేషు పద్మ, ఆఫీస్ సూపరింటెంట్ రవికుమార్, ఉపేందర్, ఎన్ఓ వీరన్న డి డి ఎం నాగరాజు బిఎన్ఓ వేణుమాధవ్ డిడిఎం కృష్ణమోహన్, డిపిఎన్ఓ కృష్ణమూర్తి, హెచ్ ఈ ఓ పుల్లయ్య సత్యనారాయణ, హెల్త్ఎడ్యుకేటర్స్ ఖాదర్ బి గీత మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత



**మెట్ పల్లి, ఆగస్టు 1: (నినాదం):** 11 కేవీ విద్యుత్ లైన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు (లైన్ క్లియరెన్స్) పనులు చేపట్టనున్న నేపథ్యంలో ఆదివారం (ఆగస్టు 2) ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ రవి తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేయబడే ప్రాంతాలు: బాలకిషన్ నగర్, నిఖిల్ భారత్ స్కూల్ పరిసరాలు, బోయవాడ, మార్కెట్ ఏరియా, శివాజీ నగర్, బంటుపేట తదితర ప్రాంతాలు.నిర్వహణ పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని, వినియోగదారులు సహకరించి అసౌకర్యాన్ని సహనంతో స్వీకరించాలని ఏడీఈ రవి విజ్ఞప్తి చేశారు.

## స్నేహబంధం వెలకట్టలేనిది



**తొర్రూరు, నినాదం న్యూస్:** స్నేహబంధం వెలకట్టలేనిదని వికాస్ హై స్కూల్ కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ తెలిపారు. మండలంలోని వెలికట్ట శివారు వికాస్ హై స్కూల్లో శనివారం ముందస్తు జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ రాఖీలను కట్టుకుని తమ స్నేహబంధాన్ని ఆత్మీయంగా పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని బంధాల లోకెల్లా స్నేహ బంధం గొప్పదని, స్నేహితుల త్యాగనిరతి వెలకట్టలేనిదని తెలిపారు.మనిషి జీవితంలో రక్త సంబంధం కంటే స్నేహబంధం గొప్పదని తెలిపారు. కుల, మత,వర్గ భేదాలు లేని పవిత్ర స్వచ్ఛమైన బంధం స్నేహమేనని పేర్కొన్నారు. నిజమైనస్నేహితుడు ఆపదలో వెన్నంటి ఉంటాడని, స్నేహితుల ఆనందం కోసం, వారిఅభ్యున్నతి కోసం చేసే త్యాగాలు ఎప్పటికీ మర్చిపోలేనివని పేర్కొన్నారు.విద్యార్థి దశలో ఏర్పడే స్నేహాలు ఎంతో స్వచ్ఛమైనవని, అవి జీవితాంతం ఒకటిగా గుర్తుగా నిలిచిపోతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కెవి రెడ్డి,ప్రిన్సిపాల్ బండి నాగరాజు,వైస్ ప్రిన్సిపాల్ వెలిశాల రాజు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ద్విచక్రవాహనం పైనుంచి పడి

# యువకుడికి తీవ్ర గాయాలు



**ఆళ్లపల్లి, ఆగస్టు 1(నినాదం):** ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడిన ఘటన ఆళ్లపల్లి మండల పరిధిలోని రాయిపాడు గ్రామం వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోయగూడెం గ్రామానికి చెందిన కార్తీక్ అనే యువకుడు తన ద్విచక్ర వాహనంపై ఆళ్లపల్లి వైపు వస్తుండగా, రాయిపాడు వద్ద ఎదురుగా అతివేగంగా వచ్చిన మరో గుర్తుతెలియని ద్విచక్ర వాహనదారుడు అతడిని బలంగా ఢీకొట్టాడు. ప్రమాదానంతరం సదరు వాహనదారుడు అక్కడి నుంచి పరారయ్యాడు.ఈ ప్రమాదంలో కార్తీక్ బైక్ పైనుంచి కిందపడటంతో తీవ్ర గాయాలై, అక్కడికక్కడే స్పృహ కోల్పోయాడు. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అత్యవసర వాహనానికి సమాచారం అందించారు. 108 సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన కార్తీక్‌ను ఆళ్లపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం, మెరుగైన వైద్యం కోసం అతడిని కొత్తగూడెం ఆసుపత్రికి తరలించారు.

## అడ్మిషన్ పేరుతో విద్యార్థుల నుంచి వసూలు చేసిన రూ. 4 వేలు తిరిగి ఇవ్వాలి

- బాధ్యతారహితంగా తల్లిదండ్రులతో విద్యార్థులతో వ్యవహరిస్తున్న ప్రిన్సిపల్ ని తొలగించాలి
- విద్యను వ్యాపారం చేస్తున్న లిటిల్ స్కాలర్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి
- లిటిల్ స్కాలర్ పాఠశాలలో ఆందోళన చేసిన విద్యార్థి సంఘాలు.పుస్తకాలు అమ్ముతున్న గదిని సీజ్ చేయించిన నాయకులు





**కామారెడ్డి రూరల్ ఆగస్టు 01 ( నినాదం ):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక లిటిల్ స్కాలర్ పాఠశాలలలో విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి అనంతరం పుస్తకాలతో కూడిన గదిని సీజ్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ లిటిల్ స్కాలర్ యాజమాన్యం విద్యార్థుల నుండి అడ్మిషన్ ఫీజుల పేరిట ఒక్కో విద్యార్థి నుండి నాలుగు వేల రూపాయలు మొత్తంగా సుమారు ఆరు లక్షల రూపాయలు అక్రమంగా వసూలు చేశారని వెంటనే వాటిని విద్యార్థులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫీజుల విషయంలో ఎవరైనా అడిగితే ప్రిన్సిపాల్ స్వాతిప్రియ దురుసుగా ప్రవర్తిస్తుందని మొత్తం డీఈఓ ఆదేశాలతోనే అన్ని రకాల ఫీజులు వసూలు చేస్తున్నామని చెప్తుందని ఇది విద్యాశాఖ అధికారులకే తెలియాలని లేదా అధికారులు. ఈ పాఠశాలతో కుమ్మక్కయ్యారా అని ప్రశ్నించారు దురుసుగా ప్రవర్తిస్తున్న ప్రిన్సిపాల్ ని వెంటనే తొలగించాలని అన్నారు. అదేవిధంగా గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేయకుండా ఇష్టానుసారంగా 50వేలనుండి 60వేలవం-కు ఫీజులు వసూలు చేస్తున్నారు కానీ సరైన సదుపాయాలు ఆటస్థలం మూత్రశాలలు మరుగుదొడ్లు ఏర్పాటు చేయలేదని అన్నారు. అదేవిధంగా అర్హత కలిగిన టీచింగ్ సిబ్బంది కాకుండా ఇంటర్ డిగ్రీ పాస్ అయిన విద్యార్థులతో చదువు చెప్పిస్తున్నారని అయినా విద్యాశాఖ అధికారులు ఇటువైపు చూడకపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే పలు డిమాండ్లను పాఠశాల యాజమాన్యం పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిఈఓ కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బివిఎం జిల్లా అధ్యక్షులు జీవియం విఠల్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి సురేష్,ఏబీవీపీ రాష్ట్ర నాయకులు చరణ్,విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు వినయ్,టీడీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నిమ్మ సురేష్,జివిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్ నాయక్,విద్యార్థి సంఘాల నాయకులు పెరుమండ్ల బుల్లెట్ చక్రవర్తి, నితిన్,అర్జున్,సాయినాథ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం । తెలంగాణ
2 ఆగస్టు 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు



**ముకలపల్లి,ఆగస్టు 01 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంములకలపల్లి మండలంలోస్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం బోనాల పండుగ వేడుకలను అత్యంత వైభవంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో మెరిసిపోయారు. బాలికలు భక్తిశ్రద్ధలతో శిరస్సుపై బోనాలను ఎత్తుకొని రాగా, బాలురు పోతురాజుల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ఆవరణ అంతా భక్తిపారవశ్యంతో, కోలాటాలు, నృత్యాలతో కోలాహలంగా మారింది.?ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిప్రధానోపాధ్యాయురాలు మడకం కమల కుమారి మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను, పండుగల విశిష్టతను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు ఎంతో దోహద పడతాయని తెలిపారు. పిల్లలకు చిన్నతనం నుంచే మన ఆచార వ్యవహారాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ బోనాల వేడుకలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ వేడుకల నిర్వహణలో ఆచార్య బృందం సభ్యులు కళ్యాణి, ఉషారాణి, త్రివేణి, రామలక్ష్మి, పెద్దారామ్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విశేషంగా కృషి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మల్లెలమడుగు-1 అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమం



**అశ్వాపురం, ఆగస్టు 01 (నినాదం ):** అశ్వాపురం మండలం,మల్లెలమడుగు-1 అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మచ్చ నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఉపసర్పంచ్ మహేష్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయుడు శ్యామసుందర్, అంగన్‌వాడీ టీచర్ రెడ్డి అరుణ, ఆశా వర్కర్ సుశీల, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ రెడ్డి అరుణ మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు దేవుడిచ్చిన అమూల్యమైన వరమని అన్నారు. శిశువు జన్మించిన గంటలోపే ముర్రుపాలు పట్టించడం ఎంతో అవసరమని, జననం నుంచి ఆరు నెలల వయస్సు వచ్చే వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు సమృద్ధిగా ఉంటాయని, రోగనిరోధక శక్తి పెంపొందడంతో పాటు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో దోహదపడతాయని వివరించారు. డబ్బా పాల కంటే తల్లిపాలే శిశువుకు ఉత్తమమైన ఆహారమని పేర్కొంటూ లిలి"తల్లిపాలు ముద్దు --డబ్బా పాలు వద్దు"లిలి అనే నినాదంతో గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతి తల్లి అవగాహన కలిగి ఉండాలని, శిశువుల ఆరోగ్య పరిరక్షణలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యక్రమం అనంతరం తల్లులకు పలు సూచనలు అందజేశారు.

## మొండికుంట ప్రాథమిక పాఠశాలలో బాలసభ నిర్వహణ

### విద్యార్థుల సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ సహకారం: సర్పంచ్ మర్రిసంధ్య



**అశ్వాపురం, ఆగస్టు 1 (నినాదం):** మండల పరిధిలోని మొండికుంట గ్రామపంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థుల ఆధ్వర్యంలో బాలసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మర్రి సంధ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ బాలసభల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావం పెంపొందుతాయని అన్నారు. బాలసభలో విద్యార్థుల నుంచే బాల అధ్యక్షుడు, బాల కార్యదర్శిని ఎన్నుకోవడం ద్వారా పాఠశాల, గ్రామానికి సంబంధించిన సమస్యలను విద్యార్థులే గుర్తించి బాలసభలో ప్రస్తావించాలని సూచించారు. ఆ సమస్యలను గ్రామపంచాయతీ దృష్టికి తీసుకువస్తే గ్రామసభలో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తూ తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి నిర్వహించే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా బాలసభ అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సంధ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేన జాతీయ కార్యదర్శిని కలిసిన అమరచింత జన సైనికులు

**అమరచింత, ఆగస్టు 1,(నినాదం):** జనసేన జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ తల్లూరిని అమరచింత జనసేన మండల నాయకులు వీధ భార్గవ్, ఆనంద్, పవన్, గోపి కలిశారు. శనివారం పాలమూరులో జరిగిన జన అభ్యుదయ గర్జన మహాసభకు శ్రీరామ్ తల్లూరి రాగా ఆయనను మర్యాదపూర్వకంగా జనసైనికులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా వ్యాప్తంగా జన సేన పార్టీని విస్తరించాలని సూచించారు. జన సైనికులు ప్రజా సమస్యల పట్ల స్పందించి ఎప్పటికప్పుడు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. అమరచింత ఆత్మకూరు మండలాల్లో జనసైనికులు చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో శివ, పండు, శ్రావణ్ కుమార్, అంజి జన సైనికులు పాల్గొన్నారు.



### మూకమామిడి పంచాయతీ నీ అన్నివిధాలుగా

## అభివృద్ధి చేస్తా :ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





**ములకలపల్లి, ఆగస్టు 01 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం ముఖామమిడి పంచాయతీ నీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. శనివారం గడుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మూకమామిడి గ్రామ పంచాయతీ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి. ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పంచాయతీలో ఉన్న సమస్యలపై ఎమ్మెల్యే కి వినతిపత్రం అందించడం జరిగింది. ముందుగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ని శాసనసభ హామీల అమలు కమిటీ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించినందుకు సాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం పంచాయితీ పరిధిలో పలు సమస్యలు వివరిస్తూ గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు ఏకలవ్య పాఠశాల సమస్య మూకమామిడి ప్రాజెక్ట్ కు సీతారామ కాలువ నీళ్లు వదలాలి అని ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాలువలు బాగు చేయాలని అలాగే మూకమామిడి పంచాయతీ గ్రామాలలో అనేక విధమైన సమస్యలను సర్పంచ్ ఎమ్మెల్యే కి వివరించారు. వెంటనే అన్ని సమస్యల మీద ప్రతి శాఖ అధికారులతో మాట్లాడి త్వరగా మంజూరు చేయాలని అధికారులకు తెలిపారు. ప్రతి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. మూకమామిడి గ్రామంలో ప్రజలకు, విద్యార్థులకు ఆన్లైన్ క్లాసులకు ఇంటర్నెట్ సౌకర్యం లేక ఇబ్బందికరంగా ఉందని సమస్యను తీర్చాలని చెప్పడంతో వెంటనే సంబంధిత సిగ్నల్ టవర్ కంపెనీ యజమానులతో మాట్లాడడం టవర్ కు అనుమతి ఇవ్వడం జరిగింది. మూకమామిడి రామాలయం గుడికి ఎండోమెంట్ అధికారులతో మాట్లాడి ఇంజనీరింగ్ అధికారులను పంపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామాలలో గ్రావిల్ రోడ్లు, రైతు పొలాలకు వెళ్లడానికి రోడ్లు ఏర్పాటు చేయాలని తెలపగా. త్వరలో ఎమ్మెల్యే నిధుల నుండి మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా కలిసి గ్రామాలను అభివృద్ధి చేయాలని. ఎన్నికలు శాశ్వతం కాదు గ్రామాల అభివృద్ధి ముఖ్యమని మంచి చేస్తే ప్రజలు శ్వాసితంగా గుర్తుంచుకుంటారని ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని అన్నారు. మూకమామిడి పంచాయతీలో సమస్యలపై పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావటం సంతోషకర విషయం అని ఇలానే కలిసి పనిచేయాలని అన్నారు, గ్రామాలలో ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలందరికీ అందే విధంగా చూడాలని. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. త్వరలో మూకమామిడి ప్రాజెక్టు ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి వల్ల పర్యటక కేంద్రంగా అభివృద్ధి కాబోతుందని రాష్ట్రంలోనే సందర్శకుల కు ప్రకృతి ప్రేమికులకు గొప్ప ఆహ్లాదకరమైన పర్యటక కేంద్రంగా మూకమామిడి ప్రాజెక్ట్ మారుతుంది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా త్వరలో పింఛన్ రెండవ విడత ఇందిరమ్మ ఇల్లు పథకాలు ప్రారంభం కాబోతున్నాయి తెలిపారు. సమస్యలు తెలిపిన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేసినందుకు ఎమ్మెల్యే కి సర్పంచ్, నాయకులు మరియు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి శీను, వట్టం శీను, సున్నం వీరస్వామి, పైదా కోటేష్, కాక బాబురావు, సోడే రాంబాబు, కుంజ నాగేంద్ర, సున్నం నాగేంద్రబాబు, కేసరి రాంబాబు, ఊకె వరుణ్, సున్నం నాగరాజు, మెచ్చా రవి, సవలం బాబు, సవలం కృష్ణయ్య, కేసరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం, ఆగస్టు 1(నినాదం):** గోదావరి వరదల ఉధృతి నేపథ్యంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం అశ్వాపురం మండలంలోని నెల్లిపాక బంజరా, రామచంద్రాపురం గ్రామాల్లోని వరద ప్రభావితప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వరద పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరదల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, సహాయక కార్యక్రమాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, ఇతర మౌలిక సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే పునరావాస కేంద్రాలను సిద్ధం చేసి ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులకు అండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కట్టుబడి ఉందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట మెడికల్ కళాశాలకు పెద్ది పేరు పెట్టాలి- సీపీఐ డిమాండ్



**నల్లబెల్లి, ఆగస్టు 1 (నినాదం):** నర్సంపేట మెడికల్ కళాశాలకు దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేరును నామకరణం చేయాలని సీపీఐ వరంగల్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి నర్సంపేట నియోజకవర్గానికి మెడికల్ కళాశాల మంజూరు చేయించడంతో పాటు నిర్మాణ పనులు పూర్తయ్యేలా పెద్ది సుదర్శన్ రెడ్డి విశేష కృషి చేశారని అన్నారు. ప్రజాప్రయోజనాల కోసం నిరంతరం పనిచేసిన ఆయన సేవలకు గుర్తింపుగా మెడికల్ కళాశాలకు ఆయన పేరును పెట్టడం సముచితమని పేర్కొన్నారు. రాజకీయాల్లో సిద్ధాంతాలు వేర్వేరుగా ఉన్నప్పటికీ తాను నమ్మిన భావజాలం కోసం నిబద్ధతతో పనిచేసిన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని, నర్సంపేట ప్రాంతంలో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో పెద్ది సీపీఐతో సమన్వయంతో పనిచేశారని గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ప్రజలు ఎన్నటికీమరవలేరని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం అన్ని రాజకీయ పార్టీలను కలచివేసిందని, ఆయన అంతిమయాత్రలో రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొనడం ఆయనపై ఉన్న అభిమానానికి నిదర్శనమని చెప్పారు. అధికార లాంఛనాలతోఅంత్యక్రియలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇదే గౌరవంతో నర్సంపేట మెడికల్ కళాశాలకు ఆయన పేరును ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించేందుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనిసాంబశివరావును త్వరలో కలుస్తామని తెలిపారు. అనంతరం పెద్ది కుటుంబ సభ్యులకు సీపీఐ జిల్లా పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు మామిండ్ల పెద్ద ఐలయ్య, పరికి కోర్నేలు, మనుగొండ ప్రసాద్, కనకం సాల్మన్, ఓదెల రవి, కొనుకటి రమేష్, కాంగ్రెస్ నాయకులు బత్తిని మల్లయ్య, బద్రూ తదితరులు పాల్గొన్నారు

## ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

### అఖిలపక్ష పార్టీలు, ఆదివాసి సంఘాల పిలుపు.



**గుండాల, ఆగస్టు 1 (నినాదం):** ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని అఖిలపక్ష పార్టీలు, ఆదివాసి కుల సంఘాలు శనివారం గుండాల మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలిండియా ట్రైబల్ ఫోరం (ఏఐటీఎఫ్) జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, ఆదివాసి సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) జిల్లా అధ్యక్షుడు వాగబోయిన చంద్రయ్య దొర మాట్లాడుతూ, 1982 ఆగస్టు 9న జెనీవాలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఆదివాసీలకు సంబంధించిన తొలి కార్యవర్గ సమావేశం జరిగిన సందర్భంగా, 1994 నుంచి ప్రతి ఏడాది ఆగస్టు 9ను ప్రపంచ ఆదివాసి దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో గుండాలలో జరిగే వేడుకల్లో పెద్ద సంఖ్యలో ఆదివాసీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆదివాసీల రక్షణ కోసం అమల్లో ఉన్న 1/70 చట్టం, పీసా చట్టాలను సమర్థంగా అమలు చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో హరితహారం, ఓపెన్‌కాస్ట్ గనుల పేరుతో అనేక మంది ఆదివాసీల భూములను సరైన పరిహారం లేకుండా స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. జీవో నెం. 3 అమలుతో అనేక మంది ఆదివాసి యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయని, ఆ జీవోను రద్దు చేయడం వల్ల ఆదివాసి యువత తీవ్రంగా నష్టపోయిందని పేర్కొన్నారు. ఆదివాసీల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఐటీడీఏల్లో కూడా గిరిజనేతరుల ఆధిపత్యం కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల అస్తిత్వం, రాజ్యాంగబద్ధ హక్కులు, చట్టాల పరిరక్షణ కోసం కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసి ప్రజలు, విద్యార్థులు, యువత, మేధావులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తుడుం దెబ్బ నాయకులు గోవింద నరసింహారావు, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు పర్శిక రవి, గడ్డం లాలయ్య, కాంగ్రెస్ నాయకుడు ఈసం పాపారావు, బీఆర్ఎస్ నాయకుడు తెల్లం భాస్కర్, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు కొమరం శాంతయ్య, తెల్లం రాజు, ఏఎస్పీ నాయకులు పునెం రమణబాబు, కల్తీ లక్ష్మణ్, బీజేపీ నాయకుడు సోలం సతీష్, ఆలిండియా ట్రైబల్ ఫోరం రాష్ట్ర నాయకుడు ఈసం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### కార్మిక కుటుంబానికి అండగా..

## మృతి చెందిన మున్సిపల్ కార్మికుడి భార్యకు రూ.20 వేల ఆర్థిక సాయం



**మెట్ పల్లి, ఆగస్టు 1 (నినాదం):** మెట్‌పల్లి మున్సిపాలిటీలో కార్మికుడిగా పనిచేస్తున్న కాంపెల్లి పోచయ్య (57) ప్రమాదవశాత్తు కోనేరులో పడి మృతి చెందడంతో ఆయన కుటుంబానికి అండగా స్థానిక ప్రజాప్రతినిధులు, తోటి కార్మికులు నిలిచారు. శనివారం మృతుడి నివాసానికి వెళ్లిన మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి, పోచయ్య భార్య లక్ష్మికి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా మున్సిపల్ కార్మిక సంఘం, తోటి కార్మికులు కలిసి మరో రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందించి తమ సంఘీభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని నాయకులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ జవాన్ ముజీబ్, నరేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఉస్మాన్, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్, అనిల్, యు. శ్రీను, సంజీవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాల గ్రామసభ, మొక్కల పంపిణీ కార్యక్రమం

### హరిత గ్రామం లక్ష్యంగా ప్రతి ఇంటా మొక్కనాటాలి



**అశ్వాపురం,ఆగస్టు 1(నినాదం ):** తుర్రవారిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని కొమ్ముగూడెం ప్రాంగణంలో శనివారం సర్పంచ్ కుంజ జాన్, ఉపసర్పంచ్ ధరావత్ హర్ష నాయక్ ఆధ్వర్యంలో బాల గ్రామసభతో పాటు మొక్కల పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుంజ జాన్, ఉపసర్పంచ్ ధరావత్ హర్ష నాయక్ మాట్లాడుతూ భావి భారత పౌరులైన చిన్నారుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పచ్చదనాన్ని పెంచేందుకు ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలనిపిలుపు నిచ్చారు. కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన చిన్నారులకు మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, చిన్నారులతో కలిసి పంచాయతీ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రతి ఇంటా మొక్కలు నాటాలని గ్రామసభలో తీర్మానించారు. అలాగే బాల గ్రామసభలో పిల్లల విద్య, ఆరోగ్యం, రక్షణ, సంక్షేమం, సమగ్ర వికాసానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.



## నల్లబెల్లికి రెగ్యులర్ ఎంపీడీవోనునియమించాలి

### జిల్లా కలెక్టర్‌కు రిజిస్టర్ పోస్టులో విజ్ఞాపన.



**నల్లబెల్లి, ఆగస్టు1 (నినాదం):** నల్లబెల్లి మండలానికి రెగ్యులర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)ను వెంటనే నియమించాలని కోరుతూ తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి, సామాజిక ఉద్యమ నేత బట్టు సాంబయ్య శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు రిజిస్టర్ పోస్టు ద్వారా విజ్ఞాపన పత్రం పంపించారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీస్‌లో ఈ విజ్ఞాపనను పంపించారు. ఈ సందర్భంగా బట్టు సాంబయ్య మాట్లాడుతూ.. 29 గ్రామపంచాయతీలు, 37,909 మంది జనాభా కలిగిన నల్లబెల్లి మండలానికి చాలాకాలంగా రెగ్యులర్ ఎంపీడీవో లేకపోవడం వల్ల ప్రజలు వివిధ ప్రభుత్వ సేవలు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని తెలిపారు. పరిపాలనా వ్యవహారాల్లో జాప్యం చోటు చేసుకోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేద న్నారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు జిల్లాఅధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత నియామకం జరగలేదని పేర్కొన్నారు. మండల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెం టనే రెగ్యులర్ ఎంపీడీవోను నియమించి పరిపాలనను గాడిలో పెట్టాలని జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో స్థా నిక సబ్ పోస్టుమాస్టర్ (ఎస్‌పీఎం) అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు

### జాదరావుపేటలో పారిశుధ్య పనులు



**కాటారం, ఆగస్టు 1 (నినాదం):** కాటారం మండలంలోని జాదరావుపేట గ్రామపంచాయతీలో వర్షాకాల వ్యాధుల నివారణకు ముందస్తు చర్యల్లో భాగంగా శనివారం విస్తృత పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, కాలనీలు, బహిరంగ ప్రదేశాల్లో పెరిగిన అవాంఛిత మొక్కలను నిర్మూలించేందుకు ప్రత్యేక నివారణ ద్రావణాన్ని పిచికారీ చేశారు. అలాగే మురుగు కాలువల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించి పారిశుధ్య కార్మికులతో శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి సువర్ణ--రమేష్, ఉప సర్పంచ్ కోట అశోక్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఐదో వార్డు సభ్యుడు దుర్గం అజయ్‌తో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని, ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి గ్రామ పారిశుధ్యానికి సహకరించాలని ప్రజాప్రతినిధులు సూచించారు.

## ఇంజనీరింగ్ విద్యార్థులకు సీఎం క్షమాపణ చెప్పాలి..

### బీజేపీ కాటారం మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్..

**కాటారం, ఆగస్టు 01(నినాదం):** తెలంగాణ ఇంజనీరింగ్ విద్యార్థులను "క్రిమినల్ వేస్ట్" అంటూ అవమానించినరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బేషరతుగా బహిరంగ క్షమాపణచెప్పాలి అని బీజేపీ కాటారం మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ డిమాండ్‌చేశారు. విద్యార్థుల గౌరవాన్ని కించపరిచేలా సీఎం మాట్లాడటం సిగ్గు చేటుఅన్నారు. విద్యార్థులను అవమానించేలా సీఎం చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై నమోదైన కేసులు, నిర్బంధచర్యలను వెంటనే తొలిగించాలని రంజిత్ కుమార్ పేర్కొన్నారు.

ఆదివారం । తెలంగాణ
2 ఆగస్టు 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన భాజపా జిల్లా అధ్యక్షుడు



**అశ్వాపురం, ఆగస్టు1(నినాదం):** గోదావరి వరదల ప్రభావంతో నష్టపోయిన అశ్వాపురం మండలంలోని అమ్మగారిపల్లి, ఆనందపురం గ్రామాల్లోని వరద ప్రభావిత ప్రాంతాలను భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వరదల కారణంగా వ్యవసాయ పొలాల్లో ఏర్పడిన పరిస్థితులను పరిశీలించి రైతులతో మాట్లాడారు. వరదల వల్ల పంటలకు జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకుని, బాధిత రైతులకు ప్రభుత్వం తక్షణమే అవసరమైన సహాయాన్ని అందించాలని కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోతు వెంకన్న, మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పొడియం బాలరాజు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు యంపల్ల సిద్ధారెడ్డి, అశ్వాపురం మండల అధ్యక్షుడు ఉమా సుధాకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గోసుల రాములు, జంగిలి వెంకటేశ్వర్లు, బూర్గంపాడు మండల అధ్యక్షుడు బీరక సాయి శ్రీను, ఆశా శ్రీనివాసరావు, ముత్యాల వంశీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కక్కిరాల రత్నాకర్ రావు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**దమ్మపేట, ఆగస్టు 1(నినాదం):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కక్కిరాల రత్నాకర్ రావు మరణం పార్టీకి తీరని లోటని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కక్కిరాల రమేష్ సోదరుడైన రత్నాకర్ రావు శనివారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జారె వెంటనే వారి నివాసానికి చేరుకుని, సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ మంత్రి జలగం ప్రసాద్ హయాంలో కాంగ్రెస్ పార్టీకి రత్నాకర్ రావు అందించిన విశేష సేవలకు గుర్తుగా ఆయన భౌతికకాయంపై కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం తీవ్ర శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ చిన్నశెట్టి చిట్టిబాబు, పగడల రాంబాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాక రమేష్, పాందేటి పెద్ద వెంకటేశ్వర రావు, పిట్టల శ్రీను, చిన్నశెట్టి గోపి, జి. నాగరాజు, దేవయ్య, అయ్యప్ప, జెట్టి వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ శనేశ్వర స్వామికి వైభవంగా తిలతైల అభిషేక పూజలు..



**బిజినపల్లి ఆగస్టు 01 (నినాదం):** శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాడ మాసం క్రిష్ణ పక్షం తదియ,చవితి శనివారం దైవనక్షత్రము నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య వైభవంగా జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అ-ర్చనపూజలు భక్తులచేనిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకర చారి, పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ ఆర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు సంతకాల సేకరణ



**కోదాడ, ఆగస్టు 1 (నినాదం):** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అనంతగిరి మండల బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు ఆలేటి సాయికృష్ణ ఆధ్వర్యంలో అనురాగ్ కళాశాలలో శనివారం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ యువమోర్చా కోదాడ అసెంబ్లీ కన్వీనర్ ఏపూరి గణేష్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారుల నడ్డి విరుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (నినాదం):** అనేక సంవత్సరాలుగా జీవనోపాధి కోసం రోడ్డు పక్కన చిన్నపాటి వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న నిరుపేద వీధి వ్యాపారుల జీవనాధారాన్ని ప్రభుత్వం దెబ్బతీస్తోంది. ఎటువంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా చిన్న వ్యాపార సముదాయాలను కూల్చివేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం టి ఎస్ ఐ ఐ సి కాలనీ నుండి రాజీవ్ గాంధీ నగర్ వరకు ఉన్న వీధి వ్యాపార సముదాయాలను సిఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేస్తుండగా,



వెంటనే పుప్పాల భాస్కర్ సంఘటన స్థలానికి చేరుకుని అధికారులను నిలదీశారు. అనంతరం ఈ విషయాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద దృష్టికి తీసుకెళ్లి, స్థానికంగా బోనాల ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కనీసం రెండు వారాల పాటు కూల్చివేతలను నిలిపి వేసి, వీధి వ్యాపారులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద టౌన్ ప్లానింగ్ అధికారులతో మాట్లాడి, తాత్కాలికంగా కూల్చివేతలను నిలిపివేయించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర



అశోక్, ఇస్మాయిల్, జై కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెల్లవారుజామున కూరగాయల మార్కెట్లో ఉద్రిక్తత..

పాత మార్కెట్ గదుల కూల్చి వేత పై అఖిలపక్ష ఆందోళన





**ఇల్లందు.ఆగస్టు, (నినాదం):** పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ గదులను అక్రమశీగా ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతకు అధికారులు సిద్ధం కావడంతో ఆ ప్రాంతమంతా ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణంతో నిండిపోయింది. శనివారం తెల్లవారుజామున మున్సిపల్ అధికారులు పోలీసు సిబ్బందితో బుల్డోజర్లను తీసుకొని పాత కూరగాయల మార్కెట్ ప్రాంతానికి చేరుకోని, సొంతగా నిర్మించుకున్న కూరగాయల దుకాణాలు తోపాటు, అక్రమంగా నిర్మించిన షెడ్లు గదులను కూల్చివేత ప్రారంభించారు. ఈ విషయం తెలుసుకున్న గతంలో ఇక్కడ కూరగాయల వ్యాపారం చేసిన వ్యాపారస్తులు అఖిలపక్ష నాయకులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకొని కూల్చివేయడం ఏంటని వారితో వాగ్వాదానికి దిగారు. దాదాపు 50 ఏళ్లకు పైగా ఇక్కడ కూరగాయల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని వీటిలో చాలామంది సొంత దుకాణాలు ఉన్నాయని వాటిని సైతం ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా కూల్చివేయటమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన మార్కెట్ ఏర్పాటు చేసినప్పటికీ వ్యాపారాలు మందకొడిగా ఉన్నాయని ముందుగా ఉన్న దుకాణాల్లోకి గిరాకీ ఉంటుందని లోనికి వెళ్లే కొలది కనీసం రోజుకు వంద రూపాయలు కూడా అమ్ముకోలేని పరిస్థితి ఉందని అక్కడికి వచ్చిన మున్సిపల్ సిబ్బంది పోలీసులకు వారు ఇబ్బందులు తెలియజేశారు. క్షణమే కూల్చివేయథాలు నిలిపివేయాలని ఇక్కడున్న దుకాణాలన్నింటికీ మున్సిపల్ శాఖకు ఇంటి పన్నులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. టి పరిస్థితిలో కూల్చివేత కొనసాగించవద్దని అఖిలపక్షం అడ్డుకోవడంతో రెండు రోజుల వరకు గడువు ఇస్తున్నామని ఈలోగా సొంతగా కూల్చివేయటము చేసుకోవాలని లేనిపక్షంలో తామే తీసివేస్తామంటూ మున్సిపల్ అధికారులు వారికి సమాధానం చెప్పి వెళ్ళిపోయారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు అబ్దుల్ నబీ సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్, మన్యం మోహన్ రావు, ఎస్కే ఖాదర్, కూల్చి వేతను ఆపు చేశారు. బీ ఆర్ ఎస్ జిల్లా నాయకులు, గ్రంధాలయ జిల్లా మాజీ అధ్యక్షులు దిండిగల రాజేందర్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, కొక్కు సారంగపాణి, బీజేపీ నేతలు మావునురి మాధవ్,గోపాలకృష్ణ కూరగాయల వ్యాపారులు గౌస్,జాని,ఖాజా, రాజేష్,ఖాదర్,తదితరులు పాల్గొని మార్కెట్ కూల్చివేత ను తీవ్రంగా ఖండించారు. మున్సిపల్ అధికారులు కు పోలీసులు బందోబస్తు తో కూల్చివేత ను తీవ్రంగా వ్యతిరేకించారు.

# ఖాళీగా ఉన్న టీజీ వైద్య విధాన పరిషత్ కమిషనర్ పదవికి పూర్తిస్థాయి అధికారిని నియమించాలి

పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల మూడు నెలల వేతనాలు చెల్లించాలి.

తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి సురేష్


**అమరచింత, ఆగస్టు 1, (నినాదం):** పదవి విరమణతో రెండు నెలలుగా ఖాళీగా ఉన్న తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ ను తక్షణమే నియమించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆత్మకూర్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదుట టీవీవీపి కమిషనర్ ను నియమించాలని, పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:- తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ గా ఉన్న డాక్టర్ అజయ్ కుమార్ పదవి విరమణ చేసి రెండు నెలలు గడుస్తున్నా నేటికీ కమిషనర్ పదవికి పూర్తిస్థాయి అధికారిని నియమించకపోవడం చేత ఉద్యోగుల సిబ్బంది సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నడుస్తున్న ఏజెన్సీల మూడు సంవత్సరాల కాల వ్యవధి ముగిసి ఏడాది గడిచిపోతున్న కొత్త టెండర్ల ప్రక్రియ నేటికీ ప్రారంభించ లేదని పాత ఏజెన్సీలకే అనుమతులు పెంచడం చేత కార్మికులు తీవ్రమైన ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా శ్రమ దోపిడీకి గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వము ఒకపక్క ప్రభుత్వ ఉద్యోగులుగా మాదిరిగా కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ సిబ్బందికి కూడా ఒకటవ తేదీన వేతనాలు చెల్లిస్తామని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన క్షేత్రస్థాయిలో మాత్రం పారిశుద్ధ్య కార్మికులకు నెలలుగా వేతనాలు పెండింగ్



లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఏజెన్సీల నిర్వాహకులను అడుగుతే మా ఏజెన్సీల సమయం అయిపోయిందని దాటవేస్తూ కార్మికులను తీవ్రమైన వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. కార్మికులకు కనీస వేతనం 26,000 పెంచే విధంగా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని లేనిచో ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికులు పార్వతమ్మ చెన్నమ్మ, బాలకిష్టమ్మ, ఎండి. మైనుద్దీన్, సత్తార్ శ్రీకాంత్,బాలరాజ్,శైలజ, బాలకృష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10న జైల్ భరో విజయవంతం చేయాలి

సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యదర్శి లాల్మియా



**వైరా, ఆగస్టు 1, (నినాదం):** కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరగనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ వైరా డివిజన్ కార్యదర్శి షేక్ లాల్ మియా పిలుపునిచ్చారు. వైరా విక్రమ్ భవన్లో శనివారం ఆ పార్టీ వైరా మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతాంగం ఎదుర్కొంటున్న సంక్షోభం రోజురోజుకు తీవ్రమవుతుందని, రైతు వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ కూలీలు, ఆటో కార్మికులకు ప్రకటించిన పెన్షన్ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యమంలో పాల్గొన్న రైతులపై నమోదుచేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. నీట్ పేపర్ లీకేజ్ పై ఢిల్లీలో జంతర్ మంతర్ పాల్గొన్న విద్యార్థులపై వేధింపు కేసులు, అక్రమ అరెస్టులను నిలిపివేయాలని, రైతాంగ సమస్యల పరిష్కారం, పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధర, వ్యవసాయ రంగంలో కార్పొరేట్ జోక్యాన్ని అరికట్టాలని, తదితర డిమాండ్ల సాధన కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆగస్టు 10న జైల్ భరో కార్యక్రమాల్లో రైతులు,వ్యవసాయ కూలీలు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ వైరా మండల కార్యదర్శి ఎలదండి బాబు, అఖిలభారత ఐక్య రైతు సంఘం వైరా డివిజన్ కార్యదర్శి పాశం అప్పారావు, మండల నాయకులు కుదురుపాక దరగయ్య, బెజవాడ రాము తదితరులు పాల్గొన్నారు.

# జర్మనీ టెక్నాలజీతో వాటర్ ట్యాంక్ పరిశుభ్రత

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు

**కల్వకుర్తి ఆగస్టు 1 (నినాదం):** తలకొండపల్లి మండలంలోని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తలకొండపల్లి మండలంలోని బాల్సుల పల్లి తండా గ్రామ పంచాయతీ పరిధిలో జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్‌ను ప్రత్యేక పద్ధతిలో శుభ్రపరిచారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పాత్లావత్ విజయదాసు, డిప్యూటీ సర్పంచ్ మూడవత్ అగ్గిరామ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలోని తాగునీటి నిల్వ ట్యాంకును ఆధునిక జర్మన్ టెక్నాలజీతో పూర్తిస్థాయిలో శుభ్రపరచడం వల్ల నీటి నాణ్య త మెరుగుపడి, ప్రజలకు ఆ రోగ్యకరమైన తాగునీరు అందుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రతతో పాటు



తాగునీటి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో కూడా నిర్వహించాలని ఐక్యత ఫౌండేషన్‌ను ప్రజలు కోరారు.

## జిల్లాలో ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లి వారోత్సవాలు



**కామారెడ్డి ప్రతినిధి,ఆగస్టు 1(నినాదం):** జిల్లాలో ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లి వారోత్స వాలు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి ప్రసన్న ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంవత్సరం తల్లి పాల వారోత్సవాల యొక్క నేపథ్యం " "స్థిరమైన జీవితం ప్రారంభానికి తల్లిపాలు -- ఫలితాలనిస్తున్న చర్యలను మరింత బలోపేతం చేయడం" తో తల్లి పాల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, పాలిచ్చే తల్లులకు అవసరమైన మద్దతు అందించడం, అనుబంధ పోషకహార పద్దతులను మెరుగు పరచడం, గృహ సందర్శన ద్వారా అవగాహన వంటి కార్యక్రమాలను అన్నీ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రసవం అయిన వెంటనే పసుపు రంగులో వచ్చే ముర్రు పాలు అత్యంత పుష్టికరమైనవని బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు మాత్రమే పట్టే విదంగా కుటుంబ సభ్యులు బాధ్యత తెసుకోవాలని, బిడ్డ యవసు 6 నెలలు వచ్చే వరకు కేవలం తల్లి పాలే పట్టాలని, తల్లి పాలు బిడ్డకు మొదటి టీకా అని, తల్లి పాలు బిడ్డను విరేచనాలు, న్యుమోనియా వంటి వ్యాధుల నుండి కాపాడతాయి అని, బిడ్డకు తల్లి పాలు తాగించడం వల్ల తల్లులకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని అలాగే తల్లి బిడ్డల మధ్య ప్రేమ అప్యయత పెరుగుతాయి అని అనేక అంశాల గురుంచి గర్భిణి, బాలింతలకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

## జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశం.. సంక్షేమ అంశాలపై సమీక్ష



**కామారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 1 (నినాదం ):** జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన శనివారం ఐడీఓసీ కలెక్టర్ సమావేశ మందిరంలో జరిగింది. ప్రజా పంపిణీ వ్యవస్థ, సంక్షేమ పథకాల అమలు, దివ్యాంగుల సమస్యల పరిష్కారంపై అధికారులు, దివ్యాంగుల సంఘం ప్రతినిధులతో కలిసి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో హాస్టళ్లు, ప్రభుత్వ విద్యా సంస్థలకు నాణ్యమైన స్టీమ్ రైస్, గ్యాస్ సిలిండర్ల సరఫరా, దివ్యాంగులకు రిజర్వేషన్ ప్రకారం చౌక ధరల దుకాణాల కేటాయింపు, ఈ-కేవైసీ సమస్యలు, నిత్యావసర సరుకుల పంపిణీ, దీపం పథకం అమలుపై చర్చించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల సమస్యలను మానవీయ దృక్పథంతో పరిష్కరించాలని, ఈ-కేవైసీ సమస్యలను వెంటనే పరిష్కరించి అర్హులందరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, ట్రైనీ కలెక్టర్ రవితేజ, డీఎం శ్రీకాంత్, రవీందర్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా చదవాలి: సర్పంచ్ యట్ల రామదాస్...



**దమ్మపేట, ఆగస్టు 1(నినాదం):** మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం ఏహెచ్ఎస్ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు, దుస్తులు, మరియు షూస్ పంపిణీ చేశారు. శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యట్ల రామదాసు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామదాసు మాట్లాడుతూ... విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న వసతులను, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పాఠశాల సిబ్బంది కృషి చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు (హెచ్‌ఎం) చంద్రకళ మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యావసరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి ఒక్కరికి వస్తువులను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ముత్యాలరావు, సరిత, ఇతర ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శ కమ్యూనిస్టు అబ్దుల్ రెహమాన్

సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం

**వైరా, ఆగస్టు 1, (నినాదం):** సీపీఎం సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ రెహమాన్ ఆదర్శ కమ్యూనిస్టు అని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం కొనియాడారు. కుటుంబ సభ్యులను శనివారం వైరా మండలం పాలడుగు గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన కుమారులతో మాట్లాడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రెహమాన్ పార్టీ అభివృద్ధికి, ప్రజా ఉద్యమాలకు చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, మండల సీనియర్ నాయకులు వనమా చిన్న సత్యనారాయణ, శాఖ కార్యదర్శి షేక్ మజీద్ బి, షేక్ మౌలాలి, షేక్ రెహానా, షేక్ సైనా బీ, శ్రీరామనేని హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం । తెలంగాణ
2 ఆగస్టు 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగ ఉపాధ్యక్షుడిగా దారా ధీరజ్



**కొత్తగూడెం, ఆగష్టు01(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొత్తగూడెం పట్టణానికి చెందిన దారా ధీరజ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, యువజన విభాగ అధ్యక్షులు శిరూప అనిల్, సెక్రటరీ ఉప్పల చంద్రశేఖర్, ట్రెజరర్ సోమిశెట్టి పవన్ కుమార్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్ చేతుల మీదుగా ధీరజ్ ఈ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా దారా ధీరజ్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర మరియు జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్య యువజనులను ఏకం చేస్తూ, వైశ్య సమాజ అభివృద్ధికి మరియు యువత సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని ఆయన ఆకాంక్షించారు. ధీరజ్ నియామకం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు మరియు యువజన విభాగం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్తగూడెం జీఎం సీహెచ్ వెంకటరమణకు టీబీజీకేఎస్ ఘన సన్మానం



**కొత్తగూడెం, ఆగష్టు01(నినాదం):** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సీహెచ్ వెంకటరమణను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏరియా కార్పొరేట్ కార్యాలయంలో ఆయనను పొన్నాడ, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జీఎం వెంకటరమణ యూనియన్ నాయకులను ఆత్మీయంగా పలకరించి మాట్లాడారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ నాయకులు మాట్లాడుతూ... జీఎం వెంకటరమణ సమర్థవంతమైన నాయకత్వంలో కొత్తగూడెం ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని, సంస్థ అభివృద్ధిలో ఏరియా అగ్రస్థానంలో నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, ఏరియా ఉపాధ్యక్షులు గడప రాజయ్య, సెంట్రల్ కమిటీ నాయకులు బోరింగ్ శంకర్, కాగితపు విజయ్, గిన్నారపు మహేందర్, మాదాసు ఈశ్వరరావు, ఫిట్ సెక్రటరీ నమిల్ల వెంకటేశ్వర్లు, కంచర్ల రాజేష్, కిష్టారం పిట్ సెక్రటరీ కే ఆంజనేయులు పాల్గొనడం జరిగింది. అలాగే ఆరే దివ్య, అనుదీప్, ఎన్. శంకర్, దేవ్ సింగ్, కిరణ్ కుమార్, గంధమల్ల దుర్గ, తిరుపతి, విద్యాసాగర్, రంజిత్, రాజ్ కుమార్ తదితర నాయకులు, ప్రతినిధులు ఈ సన్మాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను వెలికి తీయాలి

### ఆర్యభట్ట స్కూల్ చైర్మన్ మధుకర్ రెడ్డి



**తొర్రూర్ , ఆగష్టు01(నినాదం):** విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను వెలికి తీసి వారిని బావి భారత పౌరులుగాతీర్చిదిద్దాలని ఆర్యభట్ట స్కూల్ చైర్మన్ నెలకుర్తి మధుకర్ రెడ్డిఅన్నారు. శనివారం పట్టణంలోని ఆర్యభట్ట సీబీఎస్సీ స్కూల్లోవిద్యార్థుల్లో సృజనాత్మకత, సాంస్కృతిక విలువలు, నాయకత్వ లక్షణాలు మరియుప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో మెహందీ కార్యక్రమం మరియుస్కూల్ కాబినెట్ ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. మెహందీ కార్యక్రమంలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని అందమైన మెహందీడి జైన్లతో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా భారతీయ సంస్కృతి,సంప్ర దాయాల విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.అనం తరంవిద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచన, ప్రజాస్వామ్యవి లువలను పెంపొందించేందుకు స్కూల్ కాబినెట్ ఎన్నికలు నిర్వహించారు.ఎన్నికల ప్రక్రియలో విద్యార్థులు క్రమశిక్షణతో పాల్గొని తమ ఓటు హక్కునువినియోగించి విద్యార్థి నాయకులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాలకు పాఠశాల చైర్మన్ నెలకుర్తి మధుకర్ రెడ్డి ముఖ్య అతిథిగాహాజరై, విద్యార్థులు విద్యతో పాటు నాయకత్వ నైపుణ్యాలు, బాధ్యతాయుతమైనపౌరసత్వ భావనను అలవర్చుకోవాలని సూచించారు.. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ సామర్థ్యం, సేవాభావం, ప్రజాస్వా మ్యవిలువలు మరియు జట్టుగా పనిచేసే నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్రపోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయుల ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### బాధితులను పరామర్శించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 1 (నినాదం) :** నగరంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. శనివారం 42వ డివిజన్లోని చంద్రశేఖర్ కాలనీలో ఇవల ఎడతెరిపిలేని వర్షం కారణంగా షేక్ ఫిరోజ్ ఇళ్లు కూలిపోవడంతో పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...వర్షం కారణంగా ఇబ్బందులు ఏర్పడితే అధికారులకు, స్థానిక కార్పొరేటర్లకు సంప్రదించాలని కోరారు. సంబంధిత అధికారులు సైతం లోతట్టు ప్రాంతాలపై దృష్టి సారించి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లు కూడా మంజూరు చేసేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. అనంతరం నెలవారి నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బెల్లాల్ శశాంక్, 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, పసునూరి రాము, జ్యోతి మురళి, బంటు ప్రీతి ప్రవీణ్, ప్రసూన శ్రీనివాస్, శ్యామల సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు

# దమ్మపేట అర్బన్ కాలనీలో "నరక" ప్రాయణం..!

### బురదమయంగా మారిన రోడ్లు అడుగు తీసి అడుగు వేయలేని దుస్థితి

### పాలకులు మారుతున్న మారని కాలనీ రాత... మండిపడుతున్న ప్రజలు..


**దమ్మపేట, ఆగష్టు 1(నినాదం):** స్థానిక అర్బన్ కాలనీలోని ప్రధాన రహదారి ప్రస్తుతం అధ్వాన్నంగా తయారై, బురదమయంగా మారి నరకాన్ని తలపిస్తోంది. కాస్త వర్షం పడితే చాలు, ఈ రోడ్డుపై నడవడం దేవుడెరుగు.. కనీసం అడుగు తీసి అడుగు వేయలేని దుస్థితి నెలకొంది. వీధుల నిండా బురద గుంటలు రోడ్డుపై వాహనాల టైర్ల గుర్తులు లోతైన కందకాలుగా మారి, నీరు నిలిచిపోయింది. కాలనీవాసులు, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు మరియు గర్భిణీ స్త్రీలు ఈ దారి గుండా వెళ్లాలంటే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకోవాల్సి వస్తోంది. నిత్యం వాహనదారులు ఇక్కడ జారిపడి గాయాలపాలవుతున్నారు. నివాస ప్రాంతాల మధ్యలో ఇలాంటి రోడ్డు ఉండటం వల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం కూడా ఉందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల అలసత్వంపై ఆగ్రహం"**

ఓట్ల సమయంలో హామీలు గుప్పించే నాయకులు, సమస్యలు పరిష్కరించమంటే మాత్రం మొహం చాటేస్తున్నారు" అని కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలు మార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని, వారి నిర్లక్ష్యానికి ఈ రోడ్డే సజీవ సాక్ష్యమని మండిపడుతున్నారు.

**ప్రభుత్వం వెంటనే స్పందించాలి!**

ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు ఇకనైనా తమ కుంభకర్ణ నిద్ర వీడి, తక్షణమే స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ అర్బన్ కాలనీ రహదారికి శాశ్వత పరిష్కారంగా వెంటనే సీసీ రోడ్డు లేదా బీటీ రోడ్డు నిర్మించి, తమ ఇబ్బందులను తొలగించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన లు చేపడతామని కాలనీ ప్రజలు హెచ్చరిస్తున్నారు.



## జిల్లా గ్రంథాలయంలో పోటీ పరీక్షల అభ్యర్థులకు పుస్తకాల పంపిణీ

### సెకండ్ ఛాన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కట్టా సతీష్





**కొత్తగూడెం, ఆగస్టు 1 (నినాదం న్యూస్):** సెకండ్ ఛాన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కట్టా సతీష్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, జిల్లా గ్రంథాలయ లైబ్రేరియన్ మణి మృదుల, ఆర్ఎల్డి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ పృథ్వి నాయక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విద్యార్థులకు ఉపయోగకరమైన పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు కష్టపడి సిద్ధమై ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం చంద్రుగొండ మండలం రేపల్లెవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల అధ్యక్షుడు పసుపులేటి వీరప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన నోట్‌బుక్ పంపిణీ కార్యక్రమానికి కట్టా సతీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసి మాట్లాడుతూ, విద్యే జీవితాన్ని మార్చగల గొప్ప ఆయుధమని అన్నారు. పేద విద్యార్థులకు విద్య అందించడం నిజమైన సామాజిక సేవ అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎల్డి స్టూడెంట్ వింగ్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ పృథ్వి నాయక్, బీజేపీఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రామచంద్ర, ఉపాధ్యాయులు బాలా జీ, సంధ్యారాణి, డి. సంపత్, పాఠ శాల సిబ్బంది, విద్యార్థులు, నాయ కులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సమాజంలోని ప్రతి ఒక్కరూ దైవ చింతనతో మెలగాలి

### స్వామి వారిని దర్శించుకున్న ఎంపి మల్లురవి



**కల్వకుర్తి ఆగష్టు 1 (నినాదం):** సమాజంలోని ప్రతి ఒక్కరూ దైవచింతన భక్తి మార్గంలో నడిస్తే మనసుకు ప్రశాంతత దైవ అనుగ్రహం లభిస్తాయని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న 91వ విశ్వశాంతి మహా యాగం కార్యక్రమంలో ఆయన శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాగశాల ప్రదక్షణ చేశారు. అనంతరం స్వామీజీ ఆశీస్సులు తీసుకొని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రపంచంలోని మానవులందరూ సుఖ సంతోషాలతో జీవించడంతోపాటు అన్నదాతలు బాగా పంటలు పండించేందుకు వర్షం కురియాలనే లక్ష్యంతో సమాజం బాగుండాలనే తపనతో నిర్వహిస్తున్న యాగం ఎంతో గొప్పది అని చెప్పారు. దైవం కరుణిస్తే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. విశ్వంలోని సమస్త ప్రజల కర్మలను రోగాలను మానసిక దౌర్బల్యాన్ని తొలగించి పాడి పంటలు సమృద్ధిగా రండి అందరూ అభివృద్ధి చెంది సుఖసంతోషాలతో జీవించాలని ఎంపీ మల్లురవి ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శ్రీకృష్ణ కాలచక్రం, విష్ణు పంచాయతనం ఆయుత చండీ, అతిరుద్ర హోమాలు యాగాలు వివిధ కళ్యాణాలు అంగరంగవైభవంగా నిర్వహించడం ఎంతో సంతృప్తి ఇస్తుందన్నారు. అందరి బాబు కోసం శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాగం ఫలితం ఇవ్వాలని అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. వేకువ జామున ప్రత్యేక పూజలు నవగ్రహ, నక్షత్ర, సరస్వతి పూజలు జపాలు పారాయణ హోమాలు శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహ విశేష హోమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని హోమం ఆచరించారు. సాయంత్రం శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవోపేతంగ ఘనంగా నిర్వహించారు. వేద పండితులు పఠిస్తున్న వేద ఘోష కల్వకుర్తి ప్రాంతంలో భక్తి భావాన్ని పెంచుతుంది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనందకుమార్ ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరి రమేష్ బాబు, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, కాయతి విజయ్ కుమార్ రెడ్డి, పుస్తకాల రాహుల్, ఆర్యవైశ్య మహాసభ నాయకులు ఇరుకుల రామకృష్ణ, గణేష్,చిం తల రవి, చంద్రకుమార్, హకీం రాజేష్, శ్రీరాములు, మాచిపెద్ది శివకుమార్, కొండూరు గోవర్ధన్, కల్వ మనోహర్, యాగ నిర్వాహకులు బీచని బాలకృష్ణ, జూలూరు ప్రకాష్, పోలా సురేందర్, అప్పాయిపల్లి శ్రీనివాస్, గుబ్బ వెంకటేష్, మురళి, శ్రీధర్, కొండూరు కృష్ణయ్య, గోవిందు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ జిల్లా ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవాలు



**బోధన్ ప్రతినిధి, ఆగ స్టు 1:(నినాదం ):** ప్ర పంచ తల్లిపాల వారో త్సవాలసందర్భంగా బోధన్ జిల్లా ఆసుప త్రిలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విద్య ఆధ్వర్యంలో తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, ఆశా కార్యకర్తలు, పారామెడికల్ సిబ్బంది, వైద్య సిబ్బందికి తల్లిపాల ప్రయోజనాల గురించి వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ విద్య మాట్లాడుతూ శిశువు జన్మించిన తొలి గంటలోపే ముర్రుపాలు త్రాగించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. తల్లి పాలు పిల్లల్లో సహజ రోగనిరోధక శక్తిని అందించి అనేక అంటువ్యాధుల నుంచి రక్షిస్తాయని వివరించారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తెలిపారు. ఆరు నెలల తర్వాత పౌష్టికాహారంతో పాటు తల్లిపాలను అందించాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణమైన, సురక్షితమైన మరియు సహజమైన ఆహారమని పేర్కొన్నారు. ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలను అందించి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు.

## పెన్షనర్స్ అందరికి పాత ఈహెచ్ ఎస్ కార్డ్స్‌తో

# కార్పొరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం

### ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ రెడ్డి



**గద్వాల బ్యూరో ఆగష్టు 01 (నినాదం):** ప్రభుత్వ పెన్షనర్స్ కు పాత ఈహెచ్ఎస్ కార్డులో ద్వారా కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం అందుతుందని ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మిరెడ్డి అన్నారు. శనివారంజోగులాంబ గద్వాల పట్టణంలోని పాత హౌసింగ్ బోర్డ్ లో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో అధ్యక్షులు లక్ష్మిరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు బాలకిషన్ రావు ఆధ్వర్యంలో సభ్యులతో సమావేశము జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ పెన్షనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి వివరించడం జరిగిందని తెలిపారు. పెన్షనర్స్ అనారోగ్యసమస్యలతో ఇబ్బం ది పడుతున్న పెన్షనర్స్ నుండి ఈ హెచ్ ఎస్ ప్రీమియం మే 2026 నుండి బేసిక్ పే 1.5 శాతం తగ్గింపబడి ట్రస్ట్ కు జమచేయబ డుతుందనీ, 17-07-2026 నుండి క్యాష్లెస్ ట్రీట్మెంట్ మొదలైన నాటి నుండి వివిధ హాస్పిటల్స్ లో న్యాయమైన చికిత్స పొందుతున్నారు. అప్పటినుండి ట్రీట్మెంట్ ఖర్చుల అమౌంట్ బిల్స్ ఈ హెచ్ సిటికు సమర్పిస్తే వారికి ఈ హెచ్ ఎస్ నుండి డబ్బులు చెల్లించాలని తెలిపారు. హెల్త్ కార్డ్స్ విషయం లో ఆదేశిస్తూ క్రొత్త హెల్త్ కార్డ్స్ వచ్చేవరకు,పాత కార్డ్స్ తో అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ చికిత్స అందచేయా లని,హైదరాబాద్ లోని హాస్పిటల్స్ యాజమాన్యంతో సమావేశం నిర్వహించి వైద్యం అందించటానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సంఘం అధ్యక్షులు వెంకట్ రెడ్డి ఆదేశించినట్లు తెలిపారు. సర్వీస్ పెన్షనర్స్ యొక్క డి పెండెం ట్స్,ఫ్యామిలీ పెన్షనర్స్ వారి ఎలిజిబుల్ ఉన్న క్రొత్త వారికి ఈ హెచ్ ఎస్ కార్డ్స్ కొరకు సంబంధిత ఎస్ టి ఓ/ ఏ టి ఓ/ డి టి ఓ కార్యాలములలో అవసరమైన సమాచారముతో అప్లై చేసుకొనుటకు అనుమతించారు. వారికి క్రొత్త కార్డ్స్ ఇ వ్వాలి,క్రొత్త కార్డ్స్ వచ్చేవరకు పాత కార్డ్స్ తో చికిత్స అందచేయాలి. ఈ సంఘం టీఎస్ జిఆర్ఈఏ ప్రాతినిధ్యం మేరకు కర్నూల్ , విజయవాడ లలో ఎంప్యానెల్ హాస్పిటల్స్ లో చికిత్స పొందుటకు చేర్చినట్లు వారు తెలిపారు. ఈ సమావేశం లో అధ్యక్షులు లక్ష్మిరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు బాలకిషన్ రావు, ఆర్థిక కార్యదర్శి బీసిరెడ్డి, కార్యదర్శి కృష్ణారెడ్డి, సీనియర్ పెన్షనర్ హనుమంతు అధిక సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులపై ట్రాఫిక్ పోలీసుల వేధింపులు ఆపాలి

### ఆర్ఎస్పీ జిల్లా కన్వీనర్ కటారి రాములు




**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 1 (నినాదం) :** ఆటో కార్మికుల పై ట్రాఫిక్ పోలీసుల వేధింపులు ఆపాలని ఆర్ఎస్పీ జిల్లా కన్వీనర్ కటారి రాములు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని నాందేవాడ ఆర్ఎస్ పీ పార్టీ కార్యాలయంలో యూనిటెడ్ ట్రేడ్ యూనియన్ ఆఫ్ కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కన్వీనర్ కటారి రాములు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పెరిగిన డీజిల్ రేట్లలో కనీసం ఇళ్ళు కిరాయి కట్టని పరిస్థితిలో కుటుంబ పోషణ భారంతో వృత్తిని వీడవకుండా ఆటో నడిపించుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వారిపై ట్రాఫిక్ పోలీసుల జరిమానాల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోలకు ప్రతి రోజు ఫోటోలు తీసుకుంటూ ట్రాఫిక్ పోలీసులు ఫైన్ లు వేస్తున్నారని, ఒకే రోజు పులాంగ్ చౌరస్తాలో, నిఖిల్ సాయి చౌరస్తాలలో రెండు ఫోటోలు ఒకే రోజు తీసి ఆటో డ్రైవర్లకు 1200, 1500 జరిమానా విధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఒకపక్క మహాలక్ష్మి పథకం పెట్టి ఆటో డ్రైవర్ల జీవితాలు రోడ్డున పడ్డాయని, గిరాకీ లేకుండా ఇబ్బంది పడుతున్నారని ఫైన్ లు వేసి ఆటో డ్రైవర్లకు బతకలేక పోతున్నారన్నారు. పెరిగిన నిత్యవసర ధరలు, డీజిల్ రేట్లు పెరగడంతో ఆటో కిరాయి ఒక వ్యక్తికి 20 మాత్రమే ఉండడం, పైగా ట్రాఫిక్ పోలీసుల జరిమానాతో చేసిన కష్టం మొత్తం జరిమానాలకే పెడుతూ కుటుంబాలు పస్తులుండే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

## శస్త్రచికిత్సకు అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ బాధితురాలికి చెక్కు అందజేత

### చెక్కు అందజేసిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి ఆగష్టు 1 (నినాదం):** కల్వకుర్తి, మండలంలోని జీడిపల్లి గ్రామానికి చెందిన మహమూద్ బేగం (భర్త సాదిక్) కాలు శస్త్రచికిత్స కోసం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో వైద్య ఖర్చులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ 30,000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఉప్పల వెంకటేష్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి ఈ ఆర్థిక సహాయాన్ని అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు చేయూత అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. అవసరంలో ఉన్నవారికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ కల్పన కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ ఖాజా, మల్లేష్, ఖాజా, శంకర్, నవీన్, శివతో పాటు గ్రామ ప్రముఖులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు తమకు అండగా నిలిచిన ఉప్పల వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.


## 91వ విశ్వశాంతి మహా యాగానికి 51 వేల విరాళం అందజేసిన సర్పంచ్



**కల్వకుర్తి ఆగస్టు 1 (నినాదం):** కల్వకుర్తి పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న 91వ శ్రీకృష్ణ కాలచక్ర విశ్వశాంతి మహాయాగం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ యాగ నిర్వాహకులకు 51,000 వేల రూపాయల విరాళాన్ని అందజేసి తన ఆధ్యాత్మిక సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకట గౌడు మాట్లాడుతూ, ప్రపంచ శాంతి, ప్రజల సుఖసంతోషాలు, రాష్ట్రాభివృద్ధి కోసం నిర్వహిస్తున్న ఈ మహాయాగం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. యాగ నిర్వాహకులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో, నిర్వాహకులు భక్తులు యాగ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన మండల ప్రత్యేక అధికారి

**బోధన్ ప్రతినిధి, ఆగస్టు 1:(నినాదం ):** బోధన్ మండలంలోని సంగెం, మినార్ పల్లి, భవానీపేట్ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను మండల ప్రత్యేక అధికారి, డిపిఓ శ్రీనివాసరావు సందర్శించారు. మధ్యాహ్న భోజన నిర్వహణ,పరిశుభ్రత, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం, ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె. కిషోర్, ఎంపీఓ వేణుగోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రాధా రాణి, రేఖ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం, తెలంగాణ
2 ఆగస్టు 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ఫ్యూడల్ దోపిడీకి ఎదురొడ్డి నిలిచిన పోరాట యోధుడు

## కాంచం కృష్ణమూర్తి- సిపిఎం నాయకులు



**నినాదం, వేములపల్లి,ఆగస్టు 1 (నినాదం) :**ఫ్యూడల్ అణచివేత, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన విప్లవ యోధుడు కాంచం కృష్ణమూర్తి అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు, పెంటమల్ల సుకన్య తెలిపారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామంలో కాంచం కృష్ణమూర్తి 20వ వర్ధంతి సభను శనివారం వ్యవసాయ కూలీల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కృష్ణమూర్తి విశిష్ట పాత్ర పోషించారని కొనియాడారు. భూస్వాములు, దేశ్‌ముఖ్‌ల బానిస వ్యవస్థ, కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచి పోరాట బాట పట్టించారని పేర్కొన్నారు. పోరాట ప్రారంభ దశలోనే జైలు నుంచి తప్పించుకొని, పార్టీ పిలుపు మేరకు గ్రామీణ ప్రాంతాల్లో సహాయ నిరాకరణ ఉద్యమాన్ని విస్తృతం చేశారని తెలిపారు. ధాన్య వసూళ్లను అడ్డుకోవడం, పటేల్–పట్వారీల రికార్డులను స్వాధీనం చేసుకోవడం, పన్నుల నిరాకరణ వంటి కార్యక్రమాల్లో ఆయన కీలకపాత్ర పోషించారన్నారు. మోత్కూరు ప్రాంతంలో గడ్డం అమీన్, రజాకారుల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొని, అమ్మనబోలు వద్ద పోలీసులు తరలిస్తున్న ధాన్యాన్ని అడ్డుకుని పేద ప్రజలకు పంపిణీ చేసిన ధీరుడని గుర్తుచేశారు. పుచ్చలపల్లి సుందరయ్య, రావి నారాయణరెడ్డి, నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి వంటి మహానాయకులతో కలిసి పనిచేశారని తెలిపారు. కృష్ణమూర్తి ఆశయ సాధనకు వ్యవసాయ కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రెముడాల భిక్షం, నాయకులు కొండేటి సుజాత, భూలక్ష్మి, ఈశ్వరమ్మ, ప్రేమలత, మిన్నయ్య, శేఖర్, శివ శంకర్, స్థానిక వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం




**సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 1 (నినాదం) :**కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రిధికా ఇన్ హోటల్లో జరిగిన ఏఐటియుసి జిల్లా మూడవ మహాసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎఐటియుసి జిల్లాలో 31 సంఘాలు, 10 రాష్ట్ర సంఘాలతో ఐదు వేల సభ్యత్వాలతో బలమైన యూనియన్ గా జిల్లాలోకార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. గతంలో పోరాట సాధించుకున్న అనేక హక్కులను నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని, 8 గంటల పని విధానం రద్దుచేసి పారిశ్రామికవేత్తలకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను తయారు చేస్తున్నారని, సమస్యల పరిష్కారం కోసం చివరి అస్త్రంగా సమ్మెలు చేస్తున్నామని, అయితే సమ్మె చేయడం కూడా చట్ట విరుద్ధంగా ప్రకటించి సమ్మె చేసిన వారిని జైల్లో పెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని కార్మిక వర్గాలంతా ఏకం కావాలని నియంతృత్వ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో అందరం పోరాడితేనే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేశారని, దానివల్ల అనేక ప్రయోజనాలు కలుగుతున్నాయని అదేవిధంగా హమాలీ సంక్షేమ బోర్డు, ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు, ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని అన్నారు. ఈ మహాసభలో కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాస్, ధూళిపాల ధనుంజయ నాయుడు, దేవవరం మల్లేశ్వరి, జడ శ్రీనివాస్ చామల అశోక్ కుమార్, దంతాల రాంబాబు బూర వెంకటేశ్వర్లు గుగులోతు రాజారామ్ తిరుపురం సుధాకర్ రెడ్డి, నిమ్మల ప్రభాకర్, స్వప్న కవిత గోపమ్మ ఖమ్మంపాటి రాము, ఎడవెల్లి శ్రీకాంత్, సాయిబాబు, బి శ్యాంసుందర్ ఎస్ కే లతీఫ్, బూర సైదులు సిపిఐ సీనియర్ నాయకులు ఖమ్మం పాటిఅనంతయ్య సారి రాఘవరెడ్డి దంతాల పద్మ రేఖ తదితర కార్మికులు కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ చోరీలతో రైతులకు తీరని నష్టం



**భిక్కనూర్, ఆగస్టు 1 (నినాదం):**భిక్కనూర్ మండలంలోని గుర్జకుంట––బస్వాపూర్ శివారులో ట్రాన్స్‌ఫార్మర్ చోరీలు కొనసాగుతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం రాత్రి దుండగులు నాలుగు వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి వాటిలోని కాపర్ వైర్లను ఎత్తుకెళ్లారు. దీంతో సాగునీటికి విద్యుత్ సరఫరా నిలిచిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం, గత నెల రోజుల వ్యవధిలో ఇదే ప్రాంతంలో మొత్తం 15 వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ వైర్లను దొంగలు అపహరించారు. వరుస చోరీలతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ఈ ఘటనపై గుర్జకుంట గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి స్పందిస్తూ, వర్షాకాలంలో రైతులు నాట్లు వేసి పంటలపై ఆశలు పెట్టుకున్న సమయంలో ఇలాంటి చోరీలు జరగడం బాధాకరమన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ చోరీలను అరికట్టేందుకు పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదిలా ఉండగా, ఈ కేసులను పోలీసులు సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితులను త్వరలోనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు, గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## తీగలపల్లి: నాటిన ప్రతి మొక్కను బతికించాలి: సర్పంచ్, ఎంపీఓ

**కోడేరు, ఆగస్టు 1 (నినాదం):** కోడేరు మండల పరిధిలోనితీగలపల్లి పంచాయతీలోని నర్సరీని సర్పంచ్ సురేష్, ఎంపీవో బలరాం నాయక్ శనివారం నాడు పరిశీలించారు. వనమహోత్సవం టార్గెట్ 100 శాతం పూర్తయ్యేలా సమర్థవంతంగా పనులు చేపట్టాలన్నారు. నాటిన మొక్కలన్నింటినీ కంటికి రెప్పలా కాపాడుకోవాలని, సంరక్షణ చర్యల్లో నిర్లక్ష్యం వహించవద్దని ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్యకు సూచించారు. పచ్చదనం పెంచడంలో గ్రామస్థులు, అధికారులు భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ సురేష్ అన్నారు ప్రతి ఒక్కరూ బాధ్యతగా నాటిన మొక్కను బ్రతికించుకోవాలని ఆయన సూచించారు

# రౌడీ షీటర్ల తీరు మారకుంటే పీడీ యాక్ట్

### ఇన్స్పెక్టర్ ఏ. సీతయ్య




**రాజేంద్రనగర్, ఆగస్టు 1 (నినాదం) :**రౌడీ షీటర్ల తీరు మారకుంటే పీడీ యాక్ట్ అమలు చేస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏ సీతయ్య అన్నారు. రాబోయే వినాయక చవితి, బోనాల పండుగల నేపథ్యంలో శనివారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లకు ఇన్స్పెక్టర్ ఏ సీతయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ సీతయ్య మాట్లాడుతూ.... సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే సహించేది లేదని కఠినంగా హెచ్చరించారు. రౌడీ షీటర్ లందరూ పాత పద్ధతులను స్వస్తి చెప్పి, చట్టబద్ధమైన పనులు చేసుకుంటూ సన్మార్గంలో జీవించాలని ఆయన సూచించారు. శాంతియుత జీవనం ప్రతి ఒక్కరూ చట్టపరమైన పనులు చేసుకుంటూ తమ కుటుంబాలతో ప్రశాంతంగా జీవించాలని అన్నారు. రాత్రి వేళల్లో అనవసరంగా తిరగడం గుంపులు గా చేరి గొడవలకు దిగడం లేదా ప్రజలను భయాందోళనల కు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడితే తీవ్ర చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిరంతరం నిఘా: పోలీసుల తనిఖీలలో భాగంగా రాత్రి సమయాల్లో అధికారులు ఇంటికి వచ్చినప్పుడు అందుబాటులో ఉండి సహకరించాలని కోరారు. పరిసర ప్రాంతాలలో ఎవరైనా ఇతర ప్రాంతాల నుండి రౌడీషీటర్లు ఆశ్రయం పొందిన లేదా అనుమానాస్పదంగా సంచరిస్తున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. బైండోవర్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ప్రతి శనివారం నిర్వహించే పోలీస్ స్టేషన్ తనిఖీలకు తప్పనిసరిగా హాజరుకావాలని వారిని ఆదేశించారు. పద్ధతి మార్చుకొని సన్మార్గంలో నడిచే వారికి చట్ట ప్రకారం అన్ని విధాల సహకారం ఉంటుందని, మరల నేరాలకు పాల్పడితే పీడీ యాక్ట్ సహా కఠినమైన చట్టాల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## విద్య, చిన్నారుల సంక్షేమమే ధ్యేయం సర్పంచ్ పుప్పాల నరేష్..

### డిజిటల్ బోధన పరిశీలన – చిన్నారులకు దుస్తుల పంపిణీ– సర్పంచ్ వెల్లడి...



**ఆర్మూర్ ఆగస్టు 1– (నినాదం):** క్షేత్రస్థాయి తనిఖీలతో బాధ్యత చాటుకున్న సర్పంచ్ పుప్పాలనరేష్. శనివారం రోజున తిమ్మపూర్ గ్రామంలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో సర్పంచ్ విస్తృత తనిఖీలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ పరిధిలో విద్యా ప్రమాణాలు పెంచడం, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణను మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా, సర్పంచ్ ప్రత్యేక దృష్టి సారించారు. శనివారంలో రోజున గ్రామ పంచాయతీ కార్యదర్శి, నరేందర్ తో కలసి,స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల,అంగన్‌వాడీ కేంద్రాలను సర్పంచ్ సందర్శించి,క్షేత్రస్థాయి లో పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల సందర్శన సందర్భంగా, డిజిటల్ తరగతుల ద్వారా విద్య బోధన జరుగుతున్న తీరును, ఉపాధ్యాయుల బోధనా పద్ధతులను స్థానిక సర్పంచ్, కార్యదర్శి ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో నేరుగా మాట్లాడి, విద్యా సౌకర్యాలు,వారి సమస్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఆయన, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా పాఠశాల ప్రాంగణం వంట పరిసరాల్లో, అత్యున్నత స్థాయి పరిశుభ్రత పాటించాలని, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయుల తో ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి, విద్యా ప్రమాణాల పెంపుపై చర్చించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న రికార్డులు, ఆహార ధాన్యాల నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ చిన్నారులకు నూతన యూనిఫామ్ దుస్తులను అందజేశారు. పసిపిల్లల ఆరోగ్య భద్రతే ప్రధాన ధ్యేయంగా, అంగన్‌వాడీ కేంద్రాలలో సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం, నిరంతరం కొనసాగాలని సూచించారు. గ్రామ సమగ్ర అభివృద్ధి, పిల్లల భవిష్యత్తు కోసం పంచాయతీ యంత్రాంగం, ఎల్లవేళలా పూర్తి బాధ్యతతో పనిచేస్తుందని అని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

# ఉద్యమకారులు దళారులను నమ్మి మోసపోవద్దు

### జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య



**భీమదేవరపల్లి, ఆగస్టు 1 (నినాదం):**తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని భీమదేవరపల్లి మండల జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య పిలుపునిచ్చారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 2009 నుంచి 2014 వరకు భీమదేవరపల్లి మండల జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఉద్యమకారులు త్యాగాలు చేశారని, వారి సేవలను ప్రభుత్వం గుర్తించి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చిందని, ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసి నిజమైన ఉద్యమకారుల వివరాలను సేకరిస్తోందని తెలిపారు. మండల జేఏసీ చైర్మన్‌గా తమ వద్ద ఉన్న ఉద్యమకారుల పూర్తి వివరాలను సంబంధిత కమిటీకి ఇప్పటికే అందజేసినట్లు వెల్లడించారు. ఉద్యమకారులకు ప్రభుత్వ పథకాల పేరుతో కొందరు మధ్యవర్తులు, దళారులు డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నించే అవకాశం ఉందని హెచ్చరించిన సారయ్య, అలాంటి వారి మాటలు నమ్మి ఎట్టి పరిస్థితుల్లోనూ మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఏవైనా సందేహాలు ఉంటే నేరుగా సంబంధిత ప్రభుత్వ అధికారులు లేదా జేఏసీ ప్రతినిధులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం చేస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.

## ప్రతి మహిళ కలలు సాకారం చేసుకునే దిశగా ముందుకు సాగాలి



**చింతపల్లి, ఆగస్టు 1(నినాదం):** ప్రతి మహిళకు జీవితంలో ఒక లక్ష్యం, ఒక కల ఉండాలని, ఆ కలలను సాకారం చేసుకునేలా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆదర్శ మండల మహిళా సమాఖ్య పిలుపునిచ్చింది. సమాఖ్య అధ్యక్షురాలు మానుపాటి మమత అధ్యక్షతన శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మహిళల ఆర్థిక, సామాజిక, విద్యా, ఆరోగ్యాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సిఆర్పిలు భాగ్యలక్ష్మి, ప్రమీల,లు మాట్లాడుతూ మహిళలు బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా పొందుతున్న రుణాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు. పాడి పరిశ్రమ, కుట్టు కేంద్రాలు, చిన్నతరహా వ్యాపారాలు, కుటీర పరిశ్రమలు, పశు పోషణ వంటి జీవనోపాధి కార్యక్రమాలను చేపట్టి కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవాలని వివరించారు. రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా మరిన్ని ఆర్థిక అవకాశాలను పొందవచ్చని తెలిపారు. ఏ పి ఎం. నరసింహ మాట్లాడుతూమహిళలకు బ్యాంకు, స్త్రీనిధి రుణాల సద్వినియోగం, జీవనోపాధి పెంపు, ఆరోగ్యం, విద్య, మహిళా సాధికారత, పరిశుభ్రత, మౌలిక వసతులు, సంస్కృతి––సంప్రదాయాల పరిరక్షణ తదితర అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం కూడా ఆర్థికంగా బలపడుతుందన్నారు. అందుకోసం ప్రతి మహిళ చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు, రమేష్, రాజశేఖర్ , పి. నాగమణి, విజయ ,నరసింహ, అకౌంటెంట్ హైమావతి కంప్యూటర్ ఆపరేటర్ చెట్టుపల్లి వనజ, వి ఓ ఏ లు, ఇసి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డకు ముర్రు పాలే శ్రీరామరక్ష- అంగన్‌వాడీ సూపర్వైజర్ పరిమి రజిని



**నినాదం, వేములపల్లి, ఆగస్టు 1(నినాదం):**బిడ్డ పుట్టిన వెంటనే ఇచ్చే ముర్రుపాలు శిశువు ఆరోగ్యానికి శ్రీరామరక్ష లాంటివని, ఇది మొదటి టీకాగా పనిచేస్తుందని దామరచర్ల ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ సూపర్వైజర్ పరిమి రజిని తెలిపారు. శనివారం వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్, 1, 2 రావులపెంట, 1, 3 కామేపల్లి, 1, 2 ఇటిక్యాల, సెట్టిపాలెం, తిమ్మారెడ్డిగూడెం అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో నిర్వహించిన సమావేశాల్లో పరిమి రజిని మాట్లాడారు. ముర్రుపాలలో ఉండే పసుపు పచ్చని కొలెస్ట్రామ్ బిడ్డకు రోగనిరోధక శక్తిని అందిస్తుందని, పుట్టుకామెర్లు వంటి వ్యాధులు రాకుండా కాపాడుతుందని వివరించారు. నవజాత శిశువుకు తొలి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని, ఎలాంటి డబ్బా పాలు ఇవ్వకూడదని సూచించారు. డబ్బా పాల వల్ల పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి తగ్గి అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని హెచ్చరించారు. ఏడో నెల నుంచి పోషకాహారంతో పాటు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు పడితే పిల్లలు శారీరకంగా, మానసికంగా బలంగా ఎదుగుతారని తెలిపారు. తల్లిపాలలో లభించే పోషక విలువల గురించి గ్రామీణ మహిళలకు, తల్లులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పిల్లల సందీప్, ఎస్. చంద్రయ్య, పెద్దపంగ సైదులు, డి. శ్రీనివాస రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు అనిత, కాంతమ్మ, వెంకటరమణ, శారద, సుభద్ర, యాదమ్మ, విమల, తండు నిర్మల, ఆరోగ్య సిబ్బంది జి. జ్యోతి, సైదమ్మ, శ్రీధర్ రెడ్డి, ఆశా వర్కర్లు అన్నపూర్ణ, లక్ష్మి, ఆయాలు, బాలింతలు, గర్భిణులు, విద్యార్థుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.


## మారపాక దంపతులకు ఘన సన్మానం



**కొత్తగూడెం, ఆగస్టు 1(నినాదం):**ప్రముఖ సంగీత దర్శకుడు మారపాక కృష్ణస్వామి గారి సతీమణి శ్రీమతి మారపాక జ్యోతి రేణుక గారి పదవీ విరమణతో పాటు దంపతుల షష్టిపూర్తి సందర్భంగా స్థానిక పీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అభ్యుదయ కళా సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ, కృష్ణస్వామి––జ్యోతి రేణుక దంపతులు సమాజానికి ఆదర్శమని, వారి సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. అనంతరం అభ్యుదయ కళా సేవా సమితి సభ్యులు దంపతులను శాలువాలు, గజమాలలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో పలువురు కళాకారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## కుల వ్యవస్థను నిర్మూలించి, రిజర్వేషన్లు తొలగించాలి

### అంబేద్కర్ సంఘం నాయకులు చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి ఆగస్టు 1 (నినాదం):**అ నుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండ లంలోని ముల్కనూరులో అంబేద్కర్ సంఘం నాయకులు చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ, భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా బహుజన వర్గాల కు సామాజిక గౌరవం, సమాన అవకాశాలు పూర్తిగా లభించలేదని పలువురు సామాజిక ప్రతి నిధులు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రిజర్వే షన్లు తొలగించా లని జరుగుతున్న ప్రచారంపై స్పందిస్తూ, కుల వివక్ష కొనసాగుతున్నంత వరకు రిజర్వేషన్లు అవసరమని పేర్కొ న్నారు. వారి ప్రకారం, 1902లో ఛత్రపతి సాహు మహారాజు వెనుకబడిన వర్గాలకు తొలిసారిగా రిజర్వేషన్లు అమలు చేశారని, అనంతరం రాజ్యాంగం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించబడినట్లు గుర్తు చేశారు. జనాభా నిష్పత్తితో పోలిస్తే రిజర్వేషన్ల శాతం తక్కువగా ఉందని, అదే సమయంలో ఈడబ్ల్యూఎస్ కింద 10 శాతం రిజర్వేషన్ కల్పించడాన్ని ప్రస్తావిం చారు. ఇప్పటికీ అణగారిన వర్గాలు సామాజిక వివక్ష, కుల అవమానాలు, కులాంతర వివాహాలపై దాడులు, విద్యా సంస్థలు, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో వివక్షను ఎదుర్కొంటున్నాయని వారు ఆరోపించారు. కుల వ్యవస్థ కొనసాగుతున్నంత వరకు రిజర్వేషన్లు కొనసాగించాలని, రిజర్వేషన్లు తొలగించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని హెచ్చరించారు.

## భిక్కనూర్ బస్టాండ్‌లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి..



### రద్దీ వేళల్లో అదనపు బస్సులు నడపాలి

**భిక్కనూర్, ఆగస్టు 1 (నినాదం):**భిక్కనూర్ బస్టాండ్‌లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, రద్దీ సమయాల్లో అదనపు బస్సులు నడపాలని గ్రామ సర్పంచ్ బాల్యల రేఖ సుదర్శన్ కామారెడ్డి డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. భిక్కనూర్ బస్టాండ్ నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉంటుందని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వారి కోసం మూత్రశాలలు, తాగునీరు, కూర్చునేందుకు బెంచీలు తదితర మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ఉదయం ఉద్యోగులు, విద్యార్థులు ఎక్కువగా ప్రయాణించే సమయంలో బస్సుల కొరత కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఆ సమయంలో అదనపు బస్సులు నడిపి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యల సుదర్శన్, సిద్ధ రామేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాజబాబు గౌడ్, కాంగ్రెస్ నాయకులు విజయకుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి: ఎస్ఐ అనిల్



**భిక్కనూర్, ఆగస్టు 1 (నినాదం):**భిక్కనూర్ మండల పరిధిలో ఇటీవల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి కాయిల్స్ వరుసగా చోరీకి గురవుతున్న నేపథ్యంలో రైతులు, గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భిక్కనూర్ ఎస్ఐ అనిల్ సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్లకు యాంటీ థెఫ్ట్ బోల్టులు వెల్డింగ్ చేయించుకోవడం ద్వారా చోరీలను అరికట్టవచ్చని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ పొలాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రాత్రి వేళల్లో నిఘా ఉంచాలని, విలువైన విద్యుత్ పరికరాల భద్రతపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే భిక్కనూర్ పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100, 112 నంబర్లకు సమాచారం అందించాలని ఎస్ఐ అనిల్ కోరారు. ప్రజల సహకా రంతోనే ట్రాన్స్‌ఫార్మర్ చోరీలను అరికట్టి, నిందితులను త్వరగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు. రైతులు, గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## వరద బాధితులకు అండగా నిలిచిన నెల్లిపాక సర్పంచ్ ముంద్రు రామకృష్ణ



**అశ్వాపురం, ఆగస్టు 1(నినాదం):**గోదావరి వరదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు అశ్వాపురం మండలం నెల్లిపాక గ్రామపంచాయతీ సర్పంచ్ ముంద్రు రామకృష్ణ అండగా నిలిచారు. ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూడకుండా తన సొంత ఖర్చుతో వరద బాధితులకు అవసరమైన ఆహారాన్ని అందించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. వరదల కారణంగా ఆహారం, తాగునీరు వంటి కనీస అవసరాల కోసం ఇబ్బందులు పడుతున్న బాధితులను గుర్తించిన ఆయన చిన్నారులు, వృద్ధులు, మహిళలు సహా బాధితులకు పాలు, సాయంత్రం భోజనాన్ని ఏర్పాటు చేశారు. దీంతో పలువురు వరద బాధితులకు ఊరట లభించింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా పదవి అనేది అధికారాన్ని ప్రదర్శించడానికి మాత్రమే కాకుండా ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడానికేనని ముంద్రు రామకృష్ణ తన సేవల ద్వారా నిరూపించారని కొనియాడారు. ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలవడంఅభినందనీయమని పేర్కొన్నారు. వరద బాధితుల పట్ల ఆయన చూపిన సేవాభావం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని, ఇలాంటి మానవతా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తినిస్తాయని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

ఆదివారం, తెలంగాణ
02 ఆగస్టు 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## పుణ్యానికి పోతే... పాపం ఎదురైంది

### జవహర్ నగర్ లో దారిదోపిడీ

### లిఫ్ట్ పేరిట బైక్ ఆపి నగదు అపహరణ

**జవహర్ నగర్ ఆగస్టు 1 (నినాదం):** పుణ్యానికి పోతే పాపం ఎదురయ్యింది. లిఫ్ట్ అడిగి బైక్ ఎక్కిన ఓ వ్యక్తి, మరికొందరితో కలసి ఓ వ్యక్తిని బెదిరించి నగదు, ఆన్‌లైన్ బదిలీ ద్వారా సొమ్ము గుంజిన సంఘటన జవహర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. జవహర్ నగర్ ఎస్ హెచ్ ఓ సైదులు తెలిపిన వివరాల ప్రకారం... కీసరలోని వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన ఆవుల పద్మారావు (52) జులై 31వ తేదీ రాత్రి సుమారు 7:45 గంటల సమయంలో చిన్న పని నిమిత్తం జవహర్ నగర్ లోని అంబేద్కర్ నగర్‌కు వెళ్లారు. పని ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో అంబేద్కర్ నగర్ బోర్డు సమీపంలో సుమారు 23 ఏళ్ల వయస్సు గల ఓ గుర్తుతెలియని యువకుడు ఆయనను లిఫ్ట్ అడిగాడు. మానవత్వంతో పద్మారావు సదరు యువకుని బైక్‌పై ఎక్కించుకోగా, కొద్ది దూరం వెళ్లాక ఆ యువకుడు బైక్‌ను సమీపంలోని ఒక సందులోకి తీసుకువెళ్లాడు. వెంటనే అక్కడికి మరికొందరు వ్యక్తులు చేరుకుని పద్మారావు బైక్‌ను అడ్డుకున్నారు. ఆయనను బలవంతంగా లోపలికి తీసుకెళ్లి భయభ్రాంతులకు గురిచేశారు. ఈ మేరకు బాధితుని వద్ద ఉన్న రు. నాలుగువేల నగదు ను లాక్కున్నారు. అంతేకాకుండా ఆయన మొబైల్ ఫోన్ నుండి మరొకరి ఖాతాకు రూ. ఎనిమిది వందలు ఫోన్ పే ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. ఈ విషయం బయటకు చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరిస్తూ నిందితులు అక్కడి నుండి పరారయ్యారు. బాధితుడు పద్మారావు ఫిర్యాదు మేరకు జవహర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు వెల్లడించారు.

## ఎంపీ మల్లు రవికి కాంగ్రెస్ నేతల స్వాగతం



**ఆమనగల్లు, ఆగస్టు 01(నినాదం):** ఆమనగల్లు పట్టణంలో శనివారం నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అమనగల్లు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయానికి తొలిసారిగా వచ్చిన ఎంపీ మల్లు రవికి కాంగ్రెస్ నేతలు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పద్య నాయక్, ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాటనర్సింహ, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మంగ్లీ రాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శివలింగం కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరమణారెడ్డి కాలే మల్లయ్య మల్లేష్ నాయక్ శ్రీను నాయక్ సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమనగల్ మండల అభివృద్ధికి, మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని ఎంపీ మల్లురవిని కాంగ్రెస్ నాయకులు అభ్యర్థించారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుల ఎన్నిక



**వికారాబాద్, ఆగస్టు 1(నినాదం):** జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఏర్పాటు కొనసాగుతోంది ఈ నేపథ్యంలో జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం చిట్టిగిద్ద గ్రామంలో ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండల ఇన్చార్జీ దాసరి సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని నియమించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా టి ప్రేమ్ కుమార్ మాదిగ. అధికార ప్రతినిధిగా నరేందర్ మాదిగ. ఉపాధ్యక్షులు దయాకర్. సురేష్ మాదిగ. ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మాదిగ. కార్యదర్శి సుధాకర్ ప్రేమ్ మాదిగ. కోశాధికారి దయాకర్ ప్రచార కార్యదర్శి దయాకర్ కార్యవర్గ సభ్యులు. చంద్రశేఖర్ మల్లేశం కిషోర్ శివరాజ్ నవీన్ గౌరవ సలహా దారులు రాజు దయానంద్ చంద్రయ్య, నర్సింలు, అనంత్తయ్య, ఎన్నుకోవడం జరిగింది. సీనియర్ నాయకులు శేఖర్ రాంచందర్, నాగేష్, పరిగి మండలం చిట్యాల గ్రామ కమిటీని సీనియర్ నాయకుడు లాజర్ మాదిగ ఆధ్వర్యంలో ఇంచార్జీ రవికుమార్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా చింతల నర్సింలుమాదిగ, ఉపాధ్యక్షులుగా యాదయ్య మాదిగ, సుధాకర్ మాదిగ, సురేష్ మాదిగ, గంగపురి మాదిగ, చెన్నయ్య మాదిగ, సుశాంత్ మాదిగ, శివకుమార్ మాదిగ, సిగ్గం మాదిగ, సలహాదారులు గా చెన్నయ్య మాదిగ, రవిమాదిగ, ఎల్లయ్య మాదిగ, లను ఎన్నుకొన్నారు. అనంతరం పరిగి, నవాబుపేట మండల ఇంచార్జ్ లు రవికుమార్, దాసరి సుధాకర్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు పోరాడి తమ హక్కులను సాధించుకున్నారని వాటిని నేటి యువత విద్య. ఉద్యోగాల్లో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో మాదిగలు ఆర్థికంగా రాజకీయంగా ఉన్నత స్థాయిలోకి రావాలని అన్నారు అందుకు మాదిగలు సంఘటితం కావాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి మహాయాగంలో

## పాపిశెట్టి కుటుంబ సభ్యుల ప్రత్యేక పూజలు




**ఆమనగల్లు, ఆగస్టు01(నినాదం):** కల్వకుర్తి పట్టణ కేంద్రంలో జరుగుతున్న 91వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవంలో ఆమనగల్లు పట్టణానికి చెందిన ప్రముఖ సంఘసేవకులు, కౌన్సిలర్ పాపిశెట్టి శ్వేతా రాము కుటుంబ సభ్యులు కళ్యాణి మరియు అరవింద్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ దివ్య మంగళ శాసనములతో ఈ యాగం కొనసాగుతోంది. విశ్వశాంతి, లోకక్షేమం మరియు ధర్మ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ వేడుకలో వారు స్వామీజీ ఆశీస్సులు పొందారు. నిర్వాహకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాగాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# రేవల్లి మండలంలో వీధికుక్కల బెడద..

- వ్యాధిగ్రస్త కుక్కలతో బెంబేలెత్తుతున్న ప్రజలు
- వ్యాధిగ్రస్త కుక్కలతో చిన్నారులు, వృద్ధుల్లో తీవ్ర భయం
- పాఠశాలలు, కాలనీలు, ప్రధాన రహదారులపై గుంపులుగా సంచారం
- తక్షణ చర్యలు చేపట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని మండల ప్రజల విజ్ఞప్తి





**రేవల్లి, ఆగస్టు 1 (నినాదం) :** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని తదితర గ్రామాల్లో వీధి కుక్కల బెడద రోజురోజుకు పెరుగుతోంది. గతంలో అప్పుడప్పుడు మాత్రమే కనిపించే వీధి కుక్కలు ప్రస్తుతం గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా కొన్ని గ్రామాల్లో వ్యాధిగ్రస్త కుక్కలు ఇళ్ల ఆవరణల్లోకి, వీధుల్లోకి, పాఠశాలల పరిసరాల్లోకి రావడంతో చిన్నారుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు, మహిళలు, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, రాత్రి వేళల్లో విధులు ముగించుకుని ఇంటికి చేరుకునే ఉద్యోగులు వీధి కుక్కల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనాలను వెంటాడడం, ఒక్కసారిగా రోడ్డుపైకి దూసుకురావడం వల్ల ప్రమాదాలు జరిగే పరిస్థితులు తరచూ కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. పలువురు చిన్నారులు బయట ఆడుకోవడానికే భయపడుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. కొన్ని గ్రామాల్లో కుక్కలకు చర్మవ్యాధులు, ఇతర అంటువ్యాధుల లక్షణాలు కనిపిస్తున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. అలాంటి కుక్కలు చెత్త కుప్పలు, కాలువలు, ఇళ్ల ముందు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల పరిసరాల్లో తిరుగుతుండటంతో ప్రజారోగ్యంపై ఆందోళన వ్యక్తమవుతోంది. కుక్కలు కరిస్తే రేబీస్ వంటి ప్రాణాంతక వ్యాధులు సోకే ప్రమాదం ఉండటంతో ప్రజలు భయాందోళనలో జీవిస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గ్రామాల్లో చెత్త, మురుగు నీరు పేరుకుపోవడం, ఆహార వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ ఉండటం వల్ల వీధి కుక్కల సంచారం మరింత పెరిగిందని స్థానికులు పేర్కొంటున్నారు. గ్రామాల్లో పరిశుభ్రత లోపం కూడా ఈ సమస్యకు ఒక ప్రధాన కారణంగా చెబుతున్నారు. చెత్త నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. పశుసంవర్ధక శాఖ, గ్రామపంచాయతీలు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వ్యాధిగ్రస్త కుక్కలను గుర్తించి చికిత్స అందించడం, వీధి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టడం, రేబీస్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం, అవసరమైన చోట కుక్కలకు టీకాలు వేయడం, చెత్త నిర్వహణను కట్టుదిట్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రతి గ్రామంలో ఈ సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, బాటసారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్య మరింత తీవ్రమయ్యేలోపు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్లాస్టిక్ సేకరణ డ్రైవ్ విజయవంతం

- పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల ముందడుగు
- సుమారు 30 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ
- భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించడం అందరి బాధ్యత
- శ్రీనివాస్ రెడ్డి



**ఆమనగల్లు, ఆగస్టు 01(నినాదం):** పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలన లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో తలకొండపల్లిలోని అక్షర స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్లాస్టిక్ కలెక్షన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని సుమారు 30 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి పర్యావరణ పరిరక్షణ పట్ల తమ బాధ్యతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ కార్యదర్శి లయన్ జి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పునర్వినియోగం, రీసైక్లింగ్ కు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని ఆయన తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలు నేల, నీరు, గాలి కాలుష్యానికి ప్రధాన కారణంగా మారుతున్నాయి. వాటిని సక్రమంగా సేకరించి రీసైక్లింగ్‌కు పంపించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజారోగ్యాన్ని కూడా కాపాడవచ్చని,. చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో పర్యావరణ బాధ్యత, పరిశుభ్రత, సామాజిక సేవా భావాన్ని పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయన్నారు.. విద్యార్థులు తమ ఇళ్లలో, గ్రామాల్లో కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా అవగాహన కల్పించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురాగలరని అక్షర స్కూల్ గ్రీన్ కమిటీ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, కృష్ణకాంత్ తెలిపారు. క్లీన్ క్యాంపస్ -- గ్రీన్ ఫ్యూచర్ -- బెటర్ టుమారో" అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని పి ఆర్ ఓ లయన్ పాషా తెలిపారు .లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ మోహన్ రెడ్డి, లయన్ సునంద, లయన్ అంజయ్య తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, రాధిక, అఖిల, స్వాతి, పాల్గొన్నారు

# సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం






- ఎంపీ డా. మల్లు రవి
- అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయతో పనిచేయాలి
- అభివృద్ధే ద్యేయంగా ముందుకు సాగాలి
- ఆమనగల్లు సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**ఆమనగల్లు,ఆగస్టు01(నినాదం):** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్లాలంటే అధికారుల పాత్ర అత్యంత కీలకమైందని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయతో పనిచేయాలని ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి అన్నారు. ఆమనగల్లు మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిడిఓ అధ్యక్షతన మండల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశానికి ఎంపీ మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో మండలానికి సంబంధించిన వివిధ శాఖల అధికారులు అన్ని గ్రామాల సర్పంచులు హాజరయ్యారు. సమావేశంలో మండలంకు సంబందించిన పలు అభివృద్ధి అంశాలపై, అభివృద్ధి సమస్యలపై ప్రతి ఒక్క శాఖ నుంచి వచ్చి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ గ్రామ సర్పంచులు తమ సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో సమస్యను పరిష్కరించుకోవాలని వారు సూచించారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమరు తీరుపై సుదీర్ఘంగా సమీక్షించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సర్పంచ్‌లు ప్రస్తావించిన ప్రతి సమస్యను సంబంధిత అధికారులతో సమన్వయం చేసి దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. గ్రామపంచాయతీలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనుల వేగవంతమైన అమలుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి 3.16 లక్షల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే నాయిని



**హన్మకొండ,ఆగస్టు1, (నినాదం):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 51వ డివిజన్ జూలైవాడకు చెందిన నేరెళ్ల నవీన్ ప్రియాంక దంపతుల కుమారుడు నేరెళ్ల శ్రేయాన్ భార్గవ్ ఇటీవల విద్యుత్ ప్రమాదంలో గాయపడిన ఘటనపై స్పందించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి, బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే చొరవతో విద్యుత్ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి రూ. 3,16,000ల ఆర్థిక సాయాన్ని మంజూరు చేసింది. ఈ మేరకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ. 3.16 లక్షల ఆర్థిక సాయం చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రమాద బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా తక్షణమే స్పందించి సహాయం అందించడం తమ వంతు బాధ్యతగా భావిస్తున్నామని వారు తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నెక్కొండ కవిత కిషన్, డివిజన్ ఇంచార్జ్ కౌటిల్ రెడ్డి, నాయకులు మానస రామ్ ప్రసాద్, నేపాల్ రెడ్డి, రాజ్ కుమార్ విద్యుత్ శాఖ డీ ఈ సాంబారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

### మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్



**ఆమనగల్లు, ఆగస్టు 01(నినాదం):** ఆమనగల్లు పట్టణాభివృద్ధికి నిధులను మంజూరు చేయాలని కోరుతూ నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్ వినతిపత్రం అందజేశారు. పట్టణంలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, ఇతర మౌలిక వసతుల కల్పన, సుందరీకరణ పనుల కోసం హెచ్ఎండీఏ లేదా ప్రత్యేక రాష్ట్ర నిధుల నుంచి ఈ నిధులు కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా నర్సింహా, సర్పంచ్ మండ్లి రాములు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు అవ్వారి శివలింగం, నాయకులు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో..

## ప్రైవేట్ ఉద్యోగి అదృశ్యం.



**జవహర్ నగర్, ఆగస్టు 1 (నినాదం):** ఓ ప్రైవేటు ఉద్యోగి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం... ఈనెల 31వ తేదీన మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ మత్తు స్వామి కాలనీకి చెందిన డేనియల్ (21) ప్రైవేట్ ఎంప్లాయ్ గా పని చేస్తూ బాలాజీ నగర్ లోని ముత్తుస్వామి కాలనీలో నివసిస్తున్నాడు. ఈనెల 31వ తేదీన డేనియల్ మధ్యాహ్నం 3 గంటలకు ఇంట్లో నుంచి బయటికి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి రాలేదు. ఈ మేరకు డేనియల్ తల్లిదండ్రులు డేనియల్ కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. వెంటనే అతని గురించి చుట్టుపక్కల వెతికిన బంధువుల వద్ద వెతికిన అతని సమాచారం లభించలేదు. ఈ మేరకు డేనియల్ కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నర్సింగ్ ఆఫీసర్ ల సస్పెన్షన్ ఎత్తివేయాలని నిరసన



**కమలాపూర్, ఆగస్టు 1 (నినాదం) :** నర్సింగ్ ఆఫీసర్ ల సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరుతూ కమలాపూర్ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది శనివారం నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో కొద్ది రోజుల క్రితం ఇటీవల ఐదుగురు బాలింతలు అస్వస్థతకు గురైన విషయంలో, నర్సింగ్ ఆఫీసర్ లను నేరుగా సస్పెన్షన్ చేయడం దుర్మార్గం అని అన్నారు. నిరసన తెలుపుతున్న నర్సింగ్ ఆఫీసర్ లకు సూపరింటెండెంట్ డాక్టర్ చందు నాయక్ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. బాలింతల కేసు విషయంలో నర్సింగ్ ఆఫీసర్ లను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా కండిస్తున్నామన్నారు. సిబ్బంది వల్ల ఏదైనా తప్పు జరిగితే ముందుగా మెమో ఇవ్వాలి గాని సస్పెండ్ చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలతో నర్సింగ్ వృత్తికి రావాలంటేనే భయపడే పరిస్థితినీ ఉన్నతాధికారులు తీసుకువస్తున్నారనియు ఆగ్రహం వ్యక్తం చేశారు. సస్పెన్షన్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటే దశల వారీగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రవి, అపర్ణ, స్వప్న, ప్రణీత, స్నేహ, వరుణ్ మాధవ్, ప్రవణ్య నర్సింగ్ ఆఫీసర్ లు దుర్గా లోకేశ్వరి, స్వప్న, నెబ్లా, సరిత, సుమన్, షీబా, అనిత కుమారి, అనిత, కళ్యాణి, బ్యూలా సులోచన, రజిత, ఫార్మసిస్ట్ సుశ్రిత, జూనియర్ అసిస్టెంట్ శివ కార్తీక్, ల్యాబ్ టెక్నీషియన్ రాజేందర్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం
2 ఆగస్టు
2026



# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం..
## నరకయాతనలో ఎల్‌బీ నగర్ ప్రజలు



3 నెలలుగా పూర్తి కాని రోడ్డు పనులు
పగిలిన డ్రైనేజ్.. నిలిచిన టాయిలెట్ కనెక్షన్
5 రోజులుగా నరకయాతనలో మహిళలు, చిన్నారులు
డ్రైనేజ్ పునరుద్ధరణకు డిమాండ్
కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోండి
ఫైన్ వేసి, బ్లాక్ లిస్టులో చేర్చాలని డిమాండ్



**గోదావరిఖని, ఆగస్టు1 (నినాదం):** రామగుండం నగరపాలక సంస్థ 41వ డివిజన్ పరిధి ఎల్‌బీ నగర్, జవహర్ నగర్ ప్రధాన రహదారిపై జరుగుతున్న రోడ్ ఎక్స్టెన్షన్ పనులు ప్రజలకు తీవ్ర ఇబ్బందులను మిగులుస్తున్నాయి. మూడు నెలలు గడిచినా పనులు పూర్తి కాకపోవ దంతో స్థానికులు నిత్యం అవస్థలు పడుతున్నారు. అభివృద్ధి పేరుతో ప్రారంభించిన పనులు ఇప్పుడు ప్రజలకు శాపంగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్ విస్తరణలో భాగంగా డ్రైనేజ్ పైపులను పగలగొట్టిన కాంట్రాక్టర్ వాటిని ఇప్పటికీ పునరుద్ధరించక పోవడం పరిస్థితిని మరింత దయనీయంగా మార్చిం ది. గత ఐదు రోజులుగా టాయిలెట్ డ్రైనేజ్ కనెక్షన్ పూర్తిగా నిలిచి పోవడంతో అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నా యి. ఇళ్లలో మురుగునీరు నిలిచిపోవడం వల్ల దుర్వాసన వ్యాపించి ఆరోగ్య సమస్యలు తలెత్తే పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు అత్యంత ఇబ్బందులు పడుతున్నా రని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళలు స్నానాలకు, బయటకు వెళ్లడానికి, చిన్న పిల్లలను బయటకు తీసుకెళ్లడం కూడా కష్టంగా మారిందని చెబుతున్నారు. వృద్ధులు ప్రాథమిక అవసరాల కోసం కూడా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతు న్నారు. ప్రజల బాధలను పట్టించుకోవాల్సిన కాంట్రాక్టర్ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. పనులు ప్రారంభించే ముందు సరైన ప్రణాళిక లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని ఆరోపిస్తున్నారు. అధికారులు కూడా పరిస్థితిని పరిశీలించి చర్యలు తీసుకోవడంలో ఆలస్యం చేస్తున్నారని విమర్శిస్తు న్నారు. అభివృద్ధి పనులు ప్రజలకు ఉపయోగపడాలి గానీ, ఇలాంటి నరకయాతనకు గురిచేయకూడదని స్థానికులు అంటున్నారు. వెంటనే డ్రైనేజ్ వ్యవస్థను పునరుద్ధరించి టాయిలెట్ కనెక్షన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. రోడ్ ఎక్స్టెన్షన్ పనులను వేగవం తంగా పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకో వాలని స్థానికులు ప్రభుత్వాన్ని, కలెక్టర్, సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల కష్టాలు ఇకనైనా గుర్తించి తక్షణమే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.



## బోనాల ఉత్సవాలకు ప్రభుత్వ చేయూత
## 80 దేవాలయాలకు రూ. 27 లక్షల గ్రాంట్ పంపిణీ
### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్,ఆగస్టు 1( నినాదం):** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న బోనాల పండుగను పురస్కరించుకుని నియోజకవర్గంలోని అమ్మవారి ఆలయాల అభివృద్ధి, ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేక నిధులను విడుదల చేసింది. జిహెచ్ఎంసి పరిధిలోని దేవాలయాల అలంకరణ మరియు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఈ నిధులను మంజూరు చేశారు. శనివారం శివరాంపల్లిలోని శ్రీ రాందేవ్ బాబా ఆలయ ప్రాంగణంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు. హర్కర వేణుగోపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 80 దేవాలయాల కమిటీ సభ్యులకు రూ. 27 లక్షల విలువైన గ్రాంట్ చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతిరూపమైన బోనాల పండుగను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందజేసిన ఈ నిధులతో ఆయా ఆలయాల కమిటీలు అమ్మవారి ఆలయాలను సుందరంగా అలంకరించాలని, ఉత్సవాల సందర్భంగా దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆలయాల ధర్మకర్తలు, కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# పిల్లల హక్కుల పరిరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం

పాఠశాలల్లో విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు గమనిస్తే వెంటనే స్పందించాలి
జిల్లాలో బాల్య వివాహాలు, బాల కార్మికత్వాన్ని పూర్తిగా నిర్మూలించాలి
జిల్లా ప్రధాన న్యాయమూర్తి కళ్యాణ చక్రవర్తి





**గద్వాల బ్యూరో ఆగస్టు 1(నినాదం):** పిల్లల హక్కుల పరిరక్షణ,భద్రత కల్పించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్మన్ కళ్యాణ చక్రవర్తి అన్నారు.జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నాల్స "పిల్లలకు అనుకూల న్యాయ సేవల పథకం-2024" పై చైల్డ్ ప్రొటెక్షన్ అధికారుల కోసం శనివారం గద్వాల పట్టణంలోని అనంత ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఒక రోజు అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ,నాల్సా -పిల్లలకు అనుకూల న్యాయ సేవల పథకం-2024 ద్వారా ప్రతి చిన్నారికి ఉచిత న్యాయ సహాయం,పిల్లలకు అనుకూలమైన న్యాయ సేవలు అందించడం అన్నారు .అలాగే వారికి చట్టాలపై అవగాహన, అవసరమైన కౌన్సెలింగ్, రక్షణ, పునరావాసం అందించడమే లక్ష్యమన్నారు. పిల్లల గోప్యత, గౌరవ ం,భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ,సంబంధిత శాఖల సమన్వయ ంతో వారి శ్రేయస్సు కోసం ఈ పథకం పనిచేస్తుందని వివరించా రు. పోక్సో (POCSO) చట్టం-2012లో మొత్తం 46 సెక్షన్లు ఉన్నాయని, ఈ చట్టం ప్రకారం 18సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరూ పిల్లలుగా పరిగణించబడతారని తెలిపారు. పిల్లలను లైంగిక నేరాల నుంచి రక్షించడం,బాధితులకు న్యాయ పరిరక్షణ కల్పించడం ,నేరస్థులకు కఠిన శిక్షలు విధించడమే పోక్సో చట్టం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల ప్రవర్తనలో అసాధారణ మార్పులు కనిపిస్తే ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించా రు. పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకో వాలని, వేధింపులు లేదా హింసకు గురవుతున్నట్లు అనుమానం వచ్చిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి భద్రత, సంక్షేమంపై ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ కొన సాగించాలని సూచించారు. పాఠశాల మానేసిన పిల్లలను తిరిగి విద్యాభ్యాసంలోకి తీసుకురావడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలిం చాలని అన్నారు. పిల్లలపై జరిగే వేధింపులు,బాల్య వివాహాలు, బాల కార్మికత్వాన్ని అరికట్టేందుకు సంబంధిత అధికారులు చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, ప్రతి చిన్నారికి సురక్షితమైన, వివక్షలేని వాతావరణం కల్పించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం నాల్సా - పిల్లలకు అనుకూల న్యాయ సేవల పథకం-2024,పోక్సో చట్టం,బాలల హక్కులు,బాల్య వివాహాల నివారణ,బాల కార్మిక నిర్మూలన, పిల్లల రక్షణపై అవగాహన కల్పించే లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సెషన్స్ న్యాయమూర్తి వి. శ్రీనివాస్,జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి ఎ. నాగరాజు,జిల్లా విద్యా శాఖ అధికారి విజయ లక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సునంద, సీడీపీఓ ఆకాశ దీప్తి, ఉపాధ్యా యులు,తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ యాప్ వినియోగంపై
# అవగాహన సదస్సు



**కాటారం, జూలై 31 (నినాదం):** ఎరువుల విక్రయాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సెంట్రల్ యాప్ వినియోగంపై కాటారం రైతు వేదికలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ (వీసీ) ద్వారా జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు పాల్గొని ఎరువుల విక్రయాల నూతన విధానాలు, సెంట్రల్ యాప్ వినియోగం, డీలర్లు తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలపై వివరించారు. ఎరువుల విక్రయాలన్నీ సెంట్రల్ యాప్ ద్వారానే నమోదు చేయాలని, రైతులకు పారదర్శకంగా సేవలు అందించేలా డీలర్లు వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి పూర్ణిమ, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు), కాటారం మండలంలోని ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## క్రీడాకారులు నైపుణ్యాలతో
## లక్ష్యాలను చేరుకోవాలి



**గద్వాల బ్యూరో ఆగస్టు 1( నినాదం ):** క్రీడల్లో జాతీయ, అంతరా జతీయ స్థాయిలో రాణించేందుకు క్రీడాకారులు నైపుణ్యాలను పెంపొందించుకొని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం గద్వాల మండలం వీరాపూర్ గ్రామంలోని ఎస్ఆర్ విద్యానికేతన్ లో జూలై 29న ప్రారంభమైన సీబీఎస్ఈ సౌత్ క్లస్టర్ (7వ) బాలుర వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ టోర్నమెంటులో పెద్ద ఎత్తున పాల్గొన్నప్పటికీ నిర్వాహకులు వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడం గర్వకారణ మన్నారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది సమన్వ యంతో పనిచేసి క్రీడలను విజయవంతం చేశారని కొనియా డారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి క్రీడాకా రుడికి, విజేతలకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ విభాగాల వారీగా విజేతలు, రన్నర్స్ కు కలెక్టర్ పతకాలు, ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీబీఎస ఈ పాఠశాలల పరిశీలకులు శేషు, డైరెక్టర్ రాముడు, ప్రిన్సిపల్ గోన సునీత, ఇతర ఉపాధ్యాయులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

## సీజన్లో ఎల్ నినో ప్రభావం వలన ప్రత్యమ్నాయ
# పంటల సాగుపై రైతులకు అవగాహన

ప్రస్తుత పరిస్థితులలో రైతులు వరి పంటకు బదులు ఆరుతడి పంటలు పండించాలి
మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ





**మునుగోడు, ఆగస్టు 1 (నినాదం):** మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామంలో ప్రస్తుత వానా కాలం సీజన్లో ఎల్ నినో పరిస్థితుల ప్రభావం వలన ప్రత్యమ్నాయ పంటల సాగుపై రైతులకు అవగా హన కల్పించిన మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలైన,జొన్న ,సజ్జ ,మినుములు, నువ్వులు, కంది, వేరుశెనగ ,ఆముదము వంటి పంటలు వేయాలని పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పత్తి, వరి, కంది పంటలను పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం పత్తి పంటలో వచ్చే చీడపీడలో రసం పీల్చే పురుగుల ఉధృతిని తగ్గించడానికి ఎకరానికి ,పిప్రోనిల్ -400 గ్రా ం 13.0.45-కేజీం ఆగ్రో మిన్ మాక్స్ కలిపి స్ప్రేయ్ చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రస్తుతం ఎల్నినో ప్రభావం ఉండటం వలన పంట బెట్టకు గురి అయినట్లయితే నీటిలో కరిగే యూరియా 2% మరి యు 19.19 .19 వంటి మందులను పైపా టుగా పది రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసినట్లయితే బెట్ట నుంచి కోలుకోవడం జరుగుతుందని తెలియజేశారు. పత్తి, వరి పంటల గట్ల వెంబడి కందిని వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, మండల వ్యవసాయ అధికారి పద్మజ చీకటి మామిడి సర్పంచ్ జీడిమడ్ల సైదులు, వార్డ్ మెంబర్స్, వ్యవసాయ విస్తరణ అధికారి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నవీకరించిన ట్రాఫిక్
# అవుట్‌పోస్ట్ ప్రారంభం






**కామారెడ్డిప్రతినిధి, ఆగస్టు 1(నినాదం):** కామా రెడ్డి పట్టణంలో పూర్తిస్థాయిలో ఆధుని కీకరించిన ట్రాఫిక్ అవుట్‌పోస్ట్‌ను జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ప్రారంభించారు. పట్టణ ంలో పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు వేగవంతమైన, సమర్థవ ంతమైన సేవలు అందించాలనే ఉద్దేశంతో అవుట్ పోస్ట్‌ను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భ ంగా నూతన ట్రాఫిక్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరిం చిన చంద్రశేఖర్ గౌడ్‌ను ఎస్పీ అభినందిస్తూ, క్రమశిక్షణతో పాటు ప్రజలతో మర్యాదగా వ్యవహ రించాలని సూచించారు. ట్రాఫిక్ నిర్వహణను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన సిబ్బందిని కేటాయించినట్లు వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల నివారణే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఎస్పీ, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, అతివేగం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, ట్రాఫిక్ సిగ్నల్లను ఉల్లంఘించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మధుసూదన్, టౌన్ ఎస్‌హెచ్ఓ నరహరి, ట్రాఫిక్ ఎస్ఐ చంద్రశేఖర్ గౌడ్‌తో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గునుకుల వెంకట్రావమ్మకు
## కాంగ్రెస్ నేతల ఘన నివాళి



**కోదాడ,ఆగస్టు 1(నినాదం):** కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి మాతృమూర్తి గునుకుల వెంకట్రావమ్మ పార్థివదేహానికి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకటరత్నం బాబు పూలమాలలు వేసి ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్నేహం మానవత్వానికి చిరునామా

కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాపా మురళీకృష్ణ



**వైరా,ఆగస్టు 01, (నినాదం):** స్నేహం అనేది జీవితాన్ని ఆనందమయం చేసే అమూల్యమైన అనుబంధమే కాకుండా సమాజంలో మానవీయ విలువలను,పరస్పర విశ్వాసాన్ని పెంపొందించే గొప్ప అరుదైన బంధం అని లయన్స్ క్లబ్ ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ స్నేహ దినోత్సవం ఆగస్టు ఫస్ట్ సందర్భంగా చిరుకాల మిత్రులకు, విద్యార్థులకు, శ్రేయోభిలాషులకు, పట్టణ ప్రజలకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ నిజమైన స్నేహం కష్టకాలంలో తోడుగా నిలిచి మనిషికి ధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుందన్నారు. స్నేహ బంధాలు కుటుంబాల మధ్య, సమాజంలోని వివిధ వర్గాల మధ్య ఐక్యతను పెంపొందించి, శాంతియుత వాతావరణం నెలకొల్పడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థి దశలో ఏర్పడే మంచి స్నేహాలు వ్యక్తిత్వ వికాసానికి బలమైన పునాదిగా నిలుస్తాయని, విద్యతో పాటు క్రమశిక్షణ, పరస్పర గౌరవం, సహకార భావనలు అలవర్చుకోవాలని సూచించారు. నేటి డిజిటల్ యుగంలో ప్రత్యక్ష మానవ సంబంధాలు, ఆప్యాయత, పరస్పర ఆదరణ మరింత అవసరమని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, స్నేహం, సేవాభావాన్ని జీవితంలో భాగంగా చేసుకుని సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ అంతర్జాతీయ స్నేహ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రతి కుటుంబంల ఆనందం, ప్రతి స్నేహబంధం లో విశ్వాసం, ప్రతి జీవితంలో విజయాలునిండాలని ఆకాంక్షించారు.

## ఘనంగా ఆషాడ గోరింటాకు పండుగ



**కోదాడ రూరల్, ఆగస్టు 1 (నినాదం):** ఆషాడ మాసం సందర్భం గా గుడిబండ గ్రామంలో శనివారం మహిళలు గోరింటాకు పండుగను ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహిం చారు. ఓరుగం టి రమాదేవి, విజ యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్లు ప్రశాంతి, తేజశ్రీ ముఖ్య అతిథులు గా పాల్గొ న్నారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణ లో గోరింటాకు పెట్టుకుని ఆనందోత్సాహాలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరస్ప రం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆషాడ మాస విశిష్టతను గుర్తు చేసుకున్నారు. గ్రామ మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఆదివారం
2 ఆగస్టు
2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం


# రైలు ప్రయాణం కంటే.. వాహనం భద్రతే పెద్ద ఆందోళన..

**రైలు ఎక్కినా మనసు మాత్రం బైక్ దగ్గరే!**

**మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో భద్రమైన పార్కింగ్ కోసం ఎదురుచూపులు**



**మంచిర్యాల, ఆగస్టు 1(నినాదం):** రైలెక్కిన తర్వాత గమ్యస్థానానికి ఎలా చేరుకోవాలన్న ఆలోచనకంటే... స్టేషన్‌వద్ద వదిలిన తమ ద్విచక్ర వాహనం క్షేమంగా ఉంటుందో లేదో అన్న ఆందోళనే మంచిర్యాల రైల్వే స్టేషన్‌కు వచ్చే వందలాది మంది ప్రయాణికులను వెంటాడుతోంది. కుటుంబ సభ్యులను కలవడానికి, ఉద్యోగరీత్యా, వైద్య అవసరాల కోసం, చదువుల కోసం రైళ్లలో ప్రయాణించే వారు ప్రయాణం మొత్తం తమ వాహనం గురించే ఆలోచిస్తూ ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులకు సేవలందిస్తున్న మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో ఇప్పటికీ పార్కింగ్ సదుపాయం ఉన్నప్పటికీ ఎలాంటి భద్రత చర్యలు చేపట్టకపోవడంతో తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నా, స్టేషన్ అభివృద్ధి జరుగుతున్నా, పార్కింగ్ సమస్య మాత్రం అలాగే కొనసాగుతోంది. “వాహనం ఉంటుందో... పోతుందో” అనే భయం ఉదయం ఉద్యోగానికి వెళ్లేవారు, సాయంత్రం తిరిగి వచ్చే వారు, రెండు మూడు రోజుల పాటు ఇతర నగరాలకు వెళ్లేవారు తమ బైక్‌ను స్టేషన్ వద్ద వదిలి వెళ్లే సమయంలో ఒక్కటే ఆలోచన చేస్తుంటారు. తిరిగి వచ్చేసరికి వాహనం అలాగే ఉంటుందా? ఎవరైనా దొంగిలిస్తారా? విడిభాగాలు తీసుకెళ్తారా? అనే భయం వెంటాడుతూనే ఉంటుంది. కొంతమంది ప్రయాణికులు అదనపు తాళాలు, వీల్ లాక్‌లు వేసి వెళ్లినా మనశ్శాంతి ఉండడం లేదని చెబుతున్నారు.

**ద్విచక్ర వాహనాలు మాయం...**
**కన్నీటిలో మునిగిన వాహనదారులు..**

రైలు ప్రయాణం ముగించుకుని తిరిగి స్టేషన్‌కు చేరుకున్న ప్రయాణికులకు తమ ద్విచక్ర వాహనం కనిపించకపోవడం తీవ్ర వేదనకు గురిచేస్తోంది. రైల్వే స్టేషన్ వద్ద సరైన పార్కింగ్ లో భద్రత కల్పించకపోవడంతో వాహనాలు నిలిపి వెళ్లాల్సి వస్తోంది. ఇదే పరిస్థితిని ఆసరాగా చేసుకుని దొంగలు ద్విచక్ర వాహనాలను సులభంగా ఎత్తుకెళ్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఉద్యోగాలు, వ్యాపారాలు, వైద్యం, విద్య తదితర అవసరాల కోసం ప్రతిరోజూ వందలాది మంది మంచిర్యాల రైల్వే స్టేషన్‌ను ఆశ్రయిస్తుంటారు. అయితే స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులకు భద్రతతో కూడిన పార్కింగ్ లేకపోవడంతో తమ వాహనాలను ఎక్కడ ఉంచాలనే ఆందోళన నెలకొంటోంది. ప్రయాణం ముగించుకుని తిరిగి వచ్చిన తర్వాత వాహనం కనిపించకపోవడంతో బాధితులు పోలీస్ స్టేషన్‌ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. వాహనం కొనుగోలు కోసం చేసిన అప్పులు ఇంకా తీరకముందే అది దొంగల పాలవడంతో కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఉద్యోగాలకు వెళ్లేందుకు, పిల్లలను పాఠశాలకు తీసుకెళ్లేందుకు, రోజువారీ అవసరాలకు ఆధారమైన వాహనం ఒక్కసారిగా పోవడంతో వారి జీవితం అస్తవ్యస్తమవుతోంది.

**అమృత్ పథకంలో స్టేషన్ మెరిసినా..**
**ప్రయాణికుల కష్టాలు మాత్రం తీరలేదు!.**

రైల్వే స్టేషన్ అంటే ప్రయాణికులకు భద్రత, సౌకర్యం, విశ్రాంతి కల్పించే కేంద్రంగా ఉండాలి. కానీ మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో పరిస్థితి మాత్రం భిన్నంగా కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అమృత్ పథకంలో ఈ స్టేషన్‌ను ఎంపిక చేసి కోట్ల రూపాయలతో ఆధునికీకరణ పనులు చేపడుతున్నప్పటికీ, నిత్యం వేలాది మంది ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలకు మాత్రం ఇప్పటికీ పూర్తి స్థాయిలో పరిష్కారం కనిపించడం లేదు. స్టేషన్ భవనం అందంగా మారుతోంది. ప్రవేశ ద్వారాలు, వేచి ఉండే హాళ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఇతర మౌలిక వసతులు అభివృద్ధి చెందుతున్నాయి. కానీ సాధారణ ప్రయాణికుడికి అత్యంత అవసరమైన పార్కింగ్ లోటుపాట్లు కనిపిస్తున్నాయి.

**స్టేషన్ అందంగా... ప్రయాణం మాత్రం ఇబ్బందిగా**

మంచి ర్యాల జిల్లా కేంద్రం కావడంతో ప్రతిరోజూ వేలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, రోగులు ఈ స్టేషన్‌ను వినియోగిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రయాణికుల రద్దీ కొనసాగుతుంది. కానీ స్టేషన్‌కు ద్విచక్ర వాహనంపై వచ్చే వారు వాహనాన్ని ఎక్కడ ఉంచాలనే ఆందోళనతోనే ప్రయాణం ప్రారంభించాల్సి వస్తోంది. ప్రయాణికులకు అత్యంత అవసరమైన పార్కింగ్ సమస్యకు ఇప్పటికీ శాశ్వత పరిష్కారం కనిపించడం లేదు. కోట్ల రూపాయలతో స్టేషన్ అభివృద్ధి చేస్తున్నప్పుడు పార్కింగ్‌కు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది, టోకెన్ విధానంతో కూడిన అధికారిక పార్కింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా రు. రైల్వే అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని వాహనదారులు కోరుతున్నారు.

# మణుగూరు డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికే కేటాయించాలి

**ఆర్జీ-2 జీఎం ఆఫీస్ ఎదుట ఐఎన్‌టీయూసీ మహాధర్నా**

**కేంద్రంపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి**



**యైటింక్లయిన్ కాలనీ, ఆగస్టు 01,(నినాదం):** మణుగూరు డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో శనివారం సంస్థ వ్యాప్తంగా చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఆర్జీ-2 ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నా కార్యక్రమానికి యూనియన్ సెంట్రల్ జాయింట్ సెక్రటరీ గడ్డం కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..సింగరేణి సంస్థ భవిష్యత్తు, తెలంగాణ రాష్ట్ర ఇంధన భద్రత, లక్షలాది కార్మిక కుటుంబాల జీవనోపాధి దృష్ట్యా మణుగూరు డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న నాలుగేళ్లలో సంస్థకు లభించే 13 కొత్త మైనింగ్ ప్రాజెక్టులను వేగంగా అభివృద్ధి చేయాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. అలాగే మణుగూరు డీప్‌సైడ్, జేకే ఓసీ, ఆర్‌కేపీ ఓసీ ఫేజ్-2, గోలేటి ఓసీ, పీవీఎన్ఆర్ ఓసీ, ఎంవీకే ఓసీ, కేటీకే ఓసీ-2 యూజీ, జీడీకే-11 ఓసీ, కొండాపురం ఓసీ, ఆర్‌కే-5, ఆర్‌కే-6, కేకే-1, కేకే-5, ఆర్‌కే-7, ఎన్‌టీఓసీ, ఎస్ఆర్‌పీ ఓసీ-2 విస్తరణ తదితర ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. మణుగూరు డిప్‌సైడ్, పీకే ఓసీ, చెన్నూర్ సౌత్, వెంకటాపూర్-2, చిటగూడ, వెంకటాపూర్, శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌లను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. వేలం ద్వారా ప్రైవేట్ సంస్థలకు కేటాయించిన కోయగూడెం బ్లాక్-3, సత్తుపల్లి బ్లాక్-3లో ఇప్పటికీ గనుల అభివృద్ధి జరగకపోవడంతో వాటిని తిరిగి సింగరేణికే అప్పగించాలని కోరారు. వరంగల్, ములుగు జిల్లాల్లో కొత్త బొగ్గు నిల్వల అన్వేషణకు సింగరేణి ఎక్స్‌ప్లోరేషన్ విభాగాన్ని బలోపేతం చేయాలని, ఎంఎండీఆర్ చట్టంలో సవరణలు చేసి గోదావరి వ్యాలీ కోల్‌ఫీల్డ్‌లోని బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి ప్రాధాన్య క్రమంలో కేటాయించే విధానం అమలు చేయాలని సూచించారు. సింగరేణి ప్రాంతాల్లో బొగ్గు ఆధారిత పరిశ్రమలు, డౌన్‌స్ట్రీమ్ తయారీ యూనిట్లు, ఐటీ--సాఫ్ట్‌వేర్ సంస్థలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. దేశ ఇంధన భద్రతలో సింగరేణి సేవలను గుర్తించి సంస్థకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ (సీపీఎస్‌యూ) హోదా కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో చర్చలు జరపాలన్నారు. అనంతరం జీఎంకు డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఎం.డి. అక్రమ్, కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్, ఐరెడ్డి సంపత్ రెడ్డి, కొంగర రవీందర్, సలిగమ మల్లేష్, చిలుముల అవినాష్, వాసల అశోక్‌తో పాటు పలువురు నాయకులు, మహిళా ఉద్యోగులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర నుంచి అక్రమంగా గడ్డి మందుల రవాణా : నలుగురు అరెస్టు

**రూ.1.44 లక్షల విలువైన గడ్డి మందులు, కారు, రెండు బైక్‌లు స్వాధీనం**



**మంచిర్యాల, ఆగస్టు 1 (నినాదం):** మంచిర్యాల జిల్లా భీమిని మండలంలో మహారాష్ట్ర నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా గడ్డి మందులను అక్రమంగా రవాణా చేసి రైతులకు విక్రయించేందుకు ప్రయత్నించిన నలుగురు నిందితులను భీమిని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 1.44 లక్షల విలువైన 290 లీటర్ల గడ్డి మందులు, ఒక టయోటా ఇన్నోవా కారు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. తాండూర్ సర్కిల్ కార్యాలయంలో డీసీపీ ఎ. భాస్కర్ వివరాలు వెల్లడిస్తూ, విశ్వసనీయ సమాచారం మేరకు భీమిని ఎస్సై కోటేశ్వర్ బృందం తనిఖీలు నిర్వహించి నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. మహారాష్ట్రలోని రాజూరా నుంచి గడ్డి మందులను తీసుకొచ్చి అక్రమంగా విక్రయించేందుకు ప్రయత్నించినట్లు విచారణలో తేలిందన్నారు. గ్లైఫోసేట్ వంటి గడ్డి మందుల వినియోగం భూమి సారాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణం, ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్న డీసీపీ, రైతులు లైసెన్సు పొందిన దుకాణాల్లోనే మందులు కొనుగోలు చేసి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. అక్రమ విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# ప్రజల సమస్యలే మా పాదయాత్రకు బాట



**మంచిర్యాల, ఆగస్టు 1 (నినాదం):** దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ధరల భారం, గ్రామీణ సంక్షోభం, సామాజిక అసమానతలతో సామాన్య ప్రజల జీవితం రోజురోజుకూ మరింత కష్టతరంగా మారుతోందని, ఈ సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ఆగస్టు 6 నుంచి 14 వరకు దేశవ్యాప్తంగా పాదయాత్రలు చేపడుతున్నామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ఉద్యమాల ప్రధాన లక్ష్యమని, సెప్టెంబర్ 1న నిర్వహించే ‘చలో ఢిల్లీ’ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాల యంలో నిర్వహించిన జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశం ప్రస్తుతం కీలక పరిస్థితులను ఎదుర్కొంటోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల కంటే నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతు మరియు కార్మిక వర్గాల సమస్యలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలహీనత, సామాజిక అసమానతలు మరింత పెరిగాయని ఆరోపించారు. యువత ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి శ్రమిస్తున్నప్పటికీ నియామకాలు ఆలస్యం కావడం, పరీక్షల రద్దు, పేపర్ లీకేజీలు వారి భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన యువత ఉద్యమాలు ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యలకు సమాధానాలు చెప్పాల్సిన ప్రభుత్వం వాటిని పక్కనబెట్టి మతపరమైన అంశాలను ముందుకు తెస్తోందని విమర్శించారు. దేశ భవిష్యత్తు కోసం యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, కార్మికులు, రైతులు ప్రజాస్వామ్య పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించే పాదయాత్రలను విజయవంతం చేసి, సెప్టెంబర్ 1న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి, మేకల దాసు, జోగుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టిసారించాలి

**బొగ్గు ఉత్పత్తి-రక్షణలో పూర్తి సహకారం అందిస్తాం**

**ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవీ రావు**

**ఆర్జీ-2 జీఎంకు ఘన స్వాగతం పలికిన నాయకులు**



**యైటింక్లయిన్ కాలనీ, ఆగస్టు 01,(నినాదం):** సింగరేణి ఆర్జీ-2 ఏరియాకు నూతన జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్‌కు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు ఘన స్వాగతం పలికారు. శనివారం జీఎంను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఇదే సందర్భంగా ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్‌ను కూడా సత్కరించి పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వైవీ రావు మాట్లాడుతూ, ఏరియాలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపు, గని రక్షణ చర్యల అమలులో యాజమాన్యానికి సంఘం తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అదే సమయంలో కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కందుకూరి రాజరత్నం, బ్రాంచ్ కార్యదర్శి గంధం సాంబశివరావు, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు అన్నారావు, సహాయ కార్యదర్శులు శాంసన్, ఆవుల రవికుమార్, పిట్ కార్యదర్శులు సెగ్గం శంకర్, బొంత రాజు, కుమారస్వామి, రాజసాగర్, నాగుల శ్రీనివాస్, లచ్చన్నతో పాటు నాయకులు కృష్ణ, రోహిత్ రెడ్డి, వెంకటస్వామి, నసీమొద్దీన్ ఖాన్ అక్రమ్, సమత, భాగ్యలక్ష్మి, అరుణ, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పుప్పాలగూడలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

**ఇరుపక్షాల మధ్య తీవ్ర ఉద్రిక్తత**

**రాజేంద్రనగర్, ఆగస్టు 1 (నినాదం):** నార్సింగి సర్కిల్ పరిధిలోని పుప్పాలగూడ ప్రాంతంలో శనివారం టౌన్ ప్లానింగ్ అధికారులు చేపట్టిన కూల్చివేతల ప్రక్రియ స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. హెచ్‌పీ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న పైప్‌లైన్ రోడ్డులో ఆక్రమణల తొలగింపు పేరిట అధికారులు నిర్వహించిన ఈ, స్థానిక స్థల యజమానులు, అధికారుల మధ్య తీవ్ర వివాదానికి దారితీసింది. నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఏసీపీ ప్రసిద్ధ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రమేష్, వాటర్ బోర్డు అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. “పైప్‌లైన్ రోడ్డు బఫర్ జోన్‌లో చేపట్టిన అక్రమ నిర్మాణాల వల్ల వాహనదారులకు, బాటసారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రోడ్డును ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని . భవిష్యత్తులోనూ ఇటువంటి ఆక్రమణలపై కఠిన చర్యలు చేసుకుంటామన్నారు.

**ముందస్తు నోటీసులు లేకుండా దౌర్జన్యం : బాధితుల ఆగ్రహం**

మరోవైపు మున్సిపల్ అధికారుల తీరుపై స్థానిక ప్రైవేటు స్థల యజమానులు, బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం, నోటీసులు ఇవ్వకుండా, ప్రైవేటు స్థలంలో నిబంధనల ప్రకారం నిర్మించుకున్న రేకుల షెడ్డును, అందులోని షాపులను నేలమట్టం చేశారని బాధితుడు బాట్ట జంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. “మేము ప్రభుత్వానికి క్రమం తప్పకుండా ఆస్తి పన్ను చెల్లిస్తున్నాం. మున్సిపాలిటీ అనుమతులతో కూడిన ఇంటి నంబర్ కూడా ఉంది. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా, కనీసం వివరణ ఇచ్చుకునే అవకాశం కూడా ఇవ్వకుండా ఉన్నఫలంగా వచ్చి కూల్చివేయడం ఏ రకమైన న్యాయం? అధికారుల నిర్లక్ష్యం వల్ల మేము తీవ్రంగా నష్టపోయాం.”

**న్యాయం చేయాలని డిమాండ్.. బాట్ట జంగయ్య (బాధితుడు)**

నిబంధనలకు విరుద్ధంగా, నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టిన అధికారులపై ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి,



జరిగిన ఆస్తి నష్టానికి తగిన పరిహారం చెల్లించి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

## భక్తి శ్రద్ధల మధ్య శోభయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు



**కల్వకుర్తి, ఆగస్టు 1 (నినాదం):** కల్వకుర్తిలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ కాలచక్రం 91 వ విశ్వ శాంతి మహా యాగ 14 వ రోజు మహోత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ వారి దివ్య మంగళ శాసనాల మేరకు నిర్వహిస్తున్న ఆయుధ చండీ, అతిరుద్ర మహాయాగంలో భాగంగా పలు విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 7:30 గంటలకు నవగ్రహ నక్షత్ర సరస్వతి పూజ జప పారాయణ హోమములు శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహ విశేష హోమములు నిర్వహించడం జరిగింది. ఈ హోమము లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని శివునికి అభిషేకం చేసి యజ్ఞంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని నిర్వాహకులు జూలూరి రమేష్ బాబు అన్నారు. ప్రత్యేక పూజలు, హోమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగింది. అంతకుముందు నిర్వహించిన స్వామివారి శోభాయాత్రలో ప్రజలు పాల్గొని భజనలు మరియు కోలాటాలు ఆటపాటలతో ఊరేగింపులో పాల్గొనడం జరిగింది. ఈ దీపోత్సవం కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తిలకించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని విశ్వశాంతి, లోకక్షేమం, కుటుంబ సౌభాగ్యం కోసం ప్రార్థనలు చేశారు. ఈ మహాయాగ మహోత్సవాలు మరికొన్ని రోజుల పాటు కొనసాగనున్నాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో, ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరి రమేష్ బాబు, రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షుడు బిచ్చని బాలకృష్ణ, పాపి శెట్టి శ్రీనివాసులు, రైస్ మిల్లు అసోసియేషన్ కోశాధికారి ఎన్మనగండ్ల రవి,గోవిందు కృష్ణయ్య, మనోహర్,దారమోని గణేష్,సురేష్, ఆర్య వైశ్య సంఘం నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జలసిరి కార్యక్రమంతో భూగర్భ జలాల పెంపు : ఎంపీడీఓ

**ప్రతి ఇంటిలో ఇంకుడు గుంటలు తీసే విధంగా ప్రజలకు చెప్పాలి**

**పొలాల్లో నీటి కుంటాల వల్ల ఉపయోగాలను ప్రతి రైతు కు వివరించాలి**

**మండల పరిషత్ సమావేశం కి హాజరైన కార్యదర్శిలు**





**తల్లాడ, ఆగస్టు 1(నినాదం) :** తల్లాడ మండల పరిషత్ కార్యాలయం నందు వ్యవసాయ శాఖ మరియు పంచాయతీ రాజ్ శాఖల సమన్వయ సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో ఇంకుడు గుంతలు మరియు ఫాం పాండ్స్ గురించి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఎల్ నినో ప్రభావం మరియు లోటు వర్షపాతం వంటి సమస్యలను అధికమించుటకు గాను నీటి కుంటలు ఎంతో ఉపయోగం అని వాటి నిర్మాణం ఉపయోగాల గురించి ప్రతి ఒక్క ఇంటికి ప్రతి రైతు కు అవగాహన కల్పించి నిర్మాణాలు చేపట్టాలని ఎంపిడిఓ శ్రీధర్ రాజు కోరారు. ఇంకుడు గుంటలు తీయడం వల్ల వర్షపు నీరును ఆ ఇంకుడు గుంట లోకి ప్రవేశించడం వల్ల భూగర్భ జలాలు పెరిగి మన చుట్టూ పక్కల ఉన్న బావులు గాని బోర్ల లో నీటి శాతం తగ్గకుండా ఉంటాయి అని వర్షాలు కుడా సకాలం లో పడటానికి దోహద పడతాయి అని, పొలాల్లో నీటి కుంటాలు తీయడం వల్ల వాటర్ నిల్వ ఉంచినట్లయితే వాటిని కరువు కాలం లో పంటలకు సరిపడానీరువినియోగించుకొని వాడుకోవచ్చు అని అలాగే చేప పిల్లల పెంపకం కూడా చేసుకోవచ్చు అని దాని వల్ల రైతులు అధిక లాభం పొందవచ్చు అని తెలిపారు. అన్ని గ్రామాల్లో ఉన్న పంచాయతీ కార్యదర్శులు వీటి వల్ల కలుగు ఉపయోగాలను గ్రామాల్లో అందరికి తెలిసే విధంగా చెప్పాలని ఎంపిడిఓ శ్రీధర్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో తాజుద్దీన్ ,పంచాయితీ కార్యదర్శులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## పట్నం రుక్కమ్మకు నివాళులర్పించిన మాజీ పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్




**చేవెళ్ళ ఆగస్టు 01( నినాదం ):-**
ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాతృ మూర్తి రుక్కమ్మ ఇటీవల మృతి చెందింది, ఈ విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్మా జీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు షాబాద్ లోని వారి స్వగృహానికి చేరుకుని నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి లకు తెలిపారు. వరంగల్ నాయకులు విక్రమ్ రెడ్డి, మాణిక్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మాటల్లో కాదు... చేతల్లో చూపించే ఏకైక నాయకుడు మధు యాష్కీ గౌడ్

**-గడ్డిఅన్నారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దెల సునీల్ బాబు**



**ఎల్బీనగర్, ఆగస్ట్1,(నినాదం):**
ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మధు యాష్కీ గౌడ్ అని మరోసారి తన కార్యాచరణతో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నారని గడ్డిఅన్నారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దెల సునీల్ బాబు తెలిపారు. ప్రతిపక్షాలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన పరిస్థితుల్లో, గురువారం గడ్డి అన్నారం డివిజన్‌లోని పీ అండ్ టీ కాలనీలో రోడ్డు తవ్వి వదిలేయడంతో స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న విషయాన్ని మధు యాష్కీ గౌడ్ స్వయంగా పరిశీలించారు.సమస్య తీవ్రతను గుర్తించిన ఆయన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకునేలా ఆదేశించగా, సమస్యకు వెంటనే పరిష్కారం లభించిందన్నారు. ప్రజల ఇబ్బందులను తన ఇబ్బందులుగా భావిస్తూ, సమస్య తెలిసిన వెంటనే స్పందించి పరిష్కరించడం మధు యాష్కీ గౌడ్ నాయకత్వానికి నిదర్శనం అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న ఆయనకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.


## ఏఐటీయూసీ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దత్తు నాయక్**



**ఎల్బీనగర్, ఆగస్ట్ 1,(నినాదం):**
తుక్కుగూడ పట్టణం ఎస్ ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో ఏఐటీయూసీ నాలుగవ రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లాలో 27 మండలాల నుంచి వచ్చే ప్రతినిధులు హాజరవుతారు ఆయా మండలాలలో సమస్యలు, మొత్తం జిల్లా వారిగా తీసుకుని నిర్ణయాలు, రాష్ట్ర కమిటీ నిర్ణయాలు ఈ మహాసభలలో చర్చించి స్థానిక సమస్యలను తీర్మానం చేసుకొని భవిష్యత్తు పోరాటాలకు ఈ మహాసభ నాంది పలకాల్సిన అవసరం ఉంది. ఈ మహాసభలకు వచ్చే ప్రతినిధులకు అందరికీ ఏర్పాట్లు మహేశ్వరం డివిజన్ ఆహ్వాన కమిటీ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. తుక్కుగూడ పట్టణం మొత్తం ఏఐటీయూసీ జెండాలు తోరణాలతో బ్యానర్లతో ఎరుపుమయం చేయడం జరిగింది. ఈ మహాసభలో పాల్గొని జయప్రదం చేయగలరని కోరుచున్నాను.

## గడ్డి మందు తాగిన యువకుడి పరిస్థితి విషమం



**డోర్నకల్ /మరిపెడ ఆగష్టు 01(నినాదం):**
మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని శాంతి థియేటర్ దగ్గర ఉన్న పురుగుల మందు షాప్‌లో గడ్డి మందు విక్రయించిన వైనం. మండలంలోని పురుషోత్త మాయగూడెంశివారు జరుపుల తండాకు చెందిన వ్యక్తికి విక్రయించాడు. దీంతో అతను గడ్డిమందు తాగాడు. పరిస్థితి విషమించింది..17 సంవత్సరాల వయసు ఉన్న యువకుడికిగడ్డి మందు విక్రయం బీచ్ రాజు పల్లి శివారు జరుపుల తండాకు చెందిన 17సంవత్సరాల యువకుడికి మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని శాంతి థియేటర్లోసమీపంలో ఉన్న పురుగుల మందు షాపులో విక్రయించాడు. దీంతో ఆ గడ్డి మందును తాగిన యువకుడు ఖమ్మంలోనే ప్రశాంతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.వైద్యులు ఆ యువకుడి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పినట్లు సమాచారం.

## ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసిన వెంగన్నపేట సర్పంచ్ బోడ మౌనిక



**తల్లాడ, ఆగస్టు 1(నినాదం):**
తల్లాడ మండల కేంద్రం లోని వెంగన్నపేట గ్రామ పంచాయతీ లో గ్రామ సర్పంచ్ బోడ మౌనిక ఇంటి ఇంటికి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మౌనిక మాట్లాడుతూ పర్యావరణన్ని రక్షించడానికి మరియు పచ్చదానన్ని పెంచడానికి ప్రభుత్వం గ్రామాల్లో మొక్కలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది అని గ్రామాల్లో చెట్లను పెంచి వాతావరణం ను కాపాడుకోవాలి అని ఇంటి చుట్టూ పచ్చధానం ఉంటే గాలి మంచిగా విచి ఆరోగ్యం మెరుగు పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుకోని వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని గ్రామ సర్పంచ్ మౌనిక అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ బోడ శ్రీను, సెక్రటరీ నవీన్, వార్డు మెంబెర్స్ రాము, తోట రామారావు, ఎక్కిరాల విమలమ్మ, నలాజాల క్రిష్ణ కుమారి, బాలకృష్ణ,గ్రామ పంచాయతీ సిబ్బందులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులకు పాల్పడిన బిఆర్ఎస్
# మాజీ ఎమ్మెల్యే రేగాను వెంటనే అరెస్టు చేయాలి

- పార్టీ నుంచి కేసీఆర్ సస్పెండ్ చేయాలి
- బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి డిమాండ్





**మణుగూరు ఆగస్టు 1(నినాదం):**
పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు హైదరాబాదులో ఓ యువతిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ కేసులో వెంటనే రేగాను అరెస్టు చేయాలని, అలాగే బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మణుగూరు అంబేద్కర్ సెంటర్లో భారీ ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా కొనసాగుతూ రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రేగకాంతరావుకు కామం పిచ్చి పెరిగి కళ్ళు మూసుకుపోయాయని ఆయన ఈ సందర్భంగా ఆరోపించారు. హైదరాబాద్ నగరంలో యూట్యూబ్ ఛానల్ పేరుతో యువతులను ఆకర్షించేందుకు అనేక పథకాలు ప్రకటించి యువతులను లోబర్చుకున్న సంఘటనలో ఆయనపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో కేసు నమోదయి ఐదు రోజులు గడిచిపోయినఇంతవరకు ఆయనను అరెస్టు చేయడం లేదని ఆరోపించారు. చట్ట పరిధిలో ఎంత పెద్ద వ్యక్తి అయినా చట్టం తన పని తాను చేసుకుని వెళ్లాలని ఎవరిని ఉపేక్షించేది లేదని ఆయన పేర్కొన్నారు. పినపాక నియోజకవర్గం లో ఎంతో మంది మహిళలను లోబరుచుకున్న భయంతో ముందుకు రాలేకపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన చరిత్ర పినపాక నియోజకవర్గం లో తెరిసిన పుస్తకమేనని ఆయన అన్నారు. ఓ ప్రజా ప్రతినిధిగా ఎమ్మెల్యేగా ఎంతో గౌరవంగా ఉండే పదవిని అపహాస్యం చేస్తూ, మహిళలు పట్ల లైంగిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. జులై 26వ తారీఖున హైదరాబాదులో పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఐదు రోజులు అవుతున్న కాంతారావుని ఎందుకు అరెస్టు చేయడం లేదని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేగా కాంతారావు చరిత్ర పినపాక నియోజకవర్గంలో అమాయక యువతులు ఆయన వలలో పడి చాలా మంది బాధితులు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి వ్యక్తులు ప్రజాస్వామ్యంలో రాజకీయాల్లో అన అర్హులని వెంటనే కేసీఆర్ గమనించి ఆయనను హుందా గా పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి సీనియర్ నాయకులు బిక్షపతి, రమేషు, జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

## నలంద స్కూల్‌లో ఘనంగా ప్లవర్స్ డే వేడుకలు



**తొర్రూరు, ఆగస్టు 1 నినాదం :**
తొర్రూరు పట్టణంలో గల స్థానిక బీరప్ప నగర్ లోని శ్రీ నలంద పాఠశాలలో ఫ్లవర్స్ డే వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల పూల వేషధారణలో అలరించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తపరిచారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ మాట్లాడుతూ... పూలతో అనుబంధం అనేది వెలకట్టలేనిదని, కొన్ని వేల సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా మానవుల అలంకరణకు, ఔషధాల తయారీకి, సుగంధ ద్రవ్యాలను, పరిమళ ద్రవ్యాలను తయారు చేయడానికి ఉపయోగిస్తారని అన్నారు. మన సంప్రదాయ పండుగైన బతుకమ్మ సంబరాలలో ఎన్నో పూజ కార్యక్రమాలలో మరియు పానీయాలు, సలాడ్ వంటి వంటకాలలో కూడా ఉపయోగిస్తారని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాటిని సంరక్షించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జెడ్ఎస్ సి శివ, ప్రైమరీ కోఆర్డినేటర్ రజినీ , ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ సుధారాణి, అకాడమిక్ డీన్ వీరన్న , ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జులు, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.52 కోట్ల ఘరానా మోసం

- నేరార్జిత ఆస్తుల వేటలో పోలీసుల భారీ విజయం
- 35 వాహనాల స్వాధీనం
- కేరళలో ప్రధాన నిందితుడి అరెస్టు



**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 1 (నినాదం):**
అధిక లాభాల పేరుతో అమాయక పెట్టుబడిదారుల నుంచి సుమారు రూ. 52 కోట్లు వసూలు చేసిన భారీ మోసం కేసులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు కీలక పురోగతి సాధించారు. కేసు ప్రధాన నిందితుడు బేతంపూడి భరత్ కుమార్ను కేరళలో అరెస్టు చేయడంతో పాటు, అతను మోసపూరితంగా సంపాదించినట్లు అనుమానిస్తున్న 35 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో నిందితుడు భద్రాచలం ఐటీసీ పేపర్ బోర్డ్స్‌లో లేబర్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నట్లు చెప్పి, కాంట్రాక్ట్ పనుల్లో భాగస్వామ్యం కల్పిస్తానని, నెలనెలా అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి కోట్ల రూపాయలు సేకరించినట్లు పోలీసులు గుర్తించారు. బాధితులను ఆకట్టుకునేందుకు నకిలీ ఒప్పందాలు, తప్పుడు పత్రాలు రూపొందించి మోసానికి పాల్పడినట్లు తేలింది. సాంకేతిక ఆధారాలతో కేరళలోని పాలా ప్రాంతంలో నిందితుడిని పట్టుకున్న పోలీసులు, ట్రాన్సిట్ వారెంట్‌పై కొత్తగూడెంకు తీసుకొచ్చి విచారించారు. విచారణలో 6 బస్సులు, 7 కార్లు, 14 ద్విచక్ర వాహనాలు, 3 ట్రాక్టర్లు, ఒక వాటర్ ట్యాంకర్, 2 ట్రైలర్లు, 2 వ్యవసాయ పరికరాలు సహా మొత్తం 35 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. భద్రాచలంలోని రాజీవ్‌నగర్‌లో మూడు అంతస్తుల భవనం, ఒక ప్లాట్‌ను కూడా నేరార్జిత ఆస్తులుగా గుర్తించారు. పూర్తి మనీ ట్రైల్, బ్యాంకు లావాదేవీలపై విచారణ కొనసాగుతోందని, మరిన్ని బాధితులు, ఆస్తులను గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారని డీఎస్పీ ఆదినారాయణ తెలిపారు. ప్రజలు అధిక లాభాల ఆశ చూపే పెట్టుబడి పథకాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు.

## టీడీపీ సభ్యుడి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా



**కోదాడ, ఆగస్టు 1 (నినాదం):**
తెలుగుదేశం పార్టీ క్రియాశీల సభ్యుడు, లారీ డ్రైవర్‌గా పనిచేసే గుడిపూడి ఉపేందర్ ఈ ఏడాది మార్చి 27న కోదాడ డీమార్ట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయనకు టీడీపీ క్రియాశీల సభ్యత్వం ఉండటంతో పార్టీ ప్రమాద బీమా పథకం కింద రూ.5 లక్షల పరిహారం భార్య నాగమణి బ్యాంకు ఖాతాలో జమైంది. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర నాయకుడు ముత్తినేని సైదేశ్వరరావు మాట్లాడుతూ, పార్టీ క్రియాశీల సభ్యత్వం కార్యకర్తలకు, వారి కుటుంబాలకు అండగా నిలుస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఓరుగంటి ప్రభాకర్, కొల్లు నర్సయ్య, దొడ్డ గురవయ్య, కోడె వాసు, కట్టా సతీష్‌తో పాటు టీడీపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**-మరొక వ్యక్తికి తీవ్ర గాయాలు**



**చిలుకూరు, జులై 1 (నినాదం ):**
చిలుకూరు మండల కేంద్రంలో కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి పై సీతారామపురం స్టేజి సమీపంలో ద్విచక్ర వాహనం, నాలుగు చక్రాల వాహనం బొలేరో ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా ఉంది. మృతుడు మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన భూక్య నరసింహ (19)ఫోటో గ్రాఫర్ గా పనిచేస్తున్నట్లు గుర్తించారు. సీరియస్ గా ఉన్న మరో వ్యక్తి భోజ్య తండా కు చెందిన గుగులోతు గోపి రాములు అలియాస్ కొండ గా గుర్తించారు. స్థానికులు 108 ద్వారా హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిశీలించిన డాక్టర్ భూక్య నరసింహ మృతి చెందాడని నిర్ధారించారు . గుగులోతు గోపి రాములు ఆరోగ్య పరిస్తితి అత్యంత విషమం గా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు.

## పట్నం మహేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**చేవెళ్ల ఆగస్టు 01 (నినాదం):-**
శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తల్లి రుక్కమ్మకు ఇటీవల మృతిచెందగా, శనివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాళులర్పించారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని మహేందర్ రెడ్డి స్వగృహంలో రుక్కమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్నం మహేందర్ రెడ్డి తో పాటు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ ఫామైన భీమ్ భారత్ షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి సీనియర్ నేత బాద్ సర్పంచ్ అశోక్, ఉపసర్పంచ్ రాహుల్ గుప్తా మాజీ, సర్పంచ్ లు పామెన నర్సింలు, పర్వేద నర్సింహా లు, మాణిక్యం గౌడ్, కుమ్మరి చెన్నయ్య, పార్టీ అధ్యక్షుడు పెంటారెడ్డి,సర్పంచ్ తమ్మలి రవి, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**చింతపల్లి, ఆగస్టు 1 (నినాదం) :**
మండల కేంద్రంలోని నాల్గవ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ అంజమ్మ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతపై సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు వనం పద్మావతి, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై సీఎం చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

**- బీజేపీ యువ మోర్చా**

**హైదరాబాద్, నినాదం :** రతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంజనీరింగ్ విద్యార్థులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ, బీజేపీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుండే గారి ఆదేశాల మేరకు, సంగారెడ్డి జిల్లా బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో చౌటకూర్ మండలం వన్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో కలిసి జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కోశాధికారి నరేంద్ర్ దేశ్పాండే , బీజేపీ ఎస్సీ మోర్చా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చంటి ప్రభు , బీజేపీ యువ మోర్చా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొర్రా ప్రవీణ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నరేంద్ర్



దేశ్పాండే , బొర్రా ప్రవీణ్ , చంటి ప్రభు లు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులపై, ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ నిరసనను రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతం చేసి ఉద్యమాన్ని విస్తృత స్థాయికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు కూడా పాల్గొని తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తెనుగు సాయితేజ, ఆందోల్ అసెంబ్లీ లీగల్ సెల్ కన్వీనర్ కళాలి వినోద్ కుమార్ గౌడ్, ఫీజు రీయింబర్స్‌మెంట్ కన్వీనర్ పల్లె ప్రవీణ్ కుమార్ గౌడ్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ప్రవీణ్ రెడ్డి, బీజేపీ సంగారెడ్డి మండల అధ్యక్షులు గిరి గారు, ప్రవీణప్ప, పుట్టి మోహన్, రవి, నవీన్, కృష్ణ, యువ మోర్చా కార్యకర్తలు, బీజేపీ వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.